

## ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా ప్రతాపరెడ్డి ఆకస్మిక తనిఖీ

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలోని 2వ రేషన్ దుకాణాన్ని మంగళవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్త విజయ ప్రతాప్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణంలో స్టాక్ రిజిస్టర్, నిత్యవసర సరుకులను పరిశీలించారు. రేషన్ దుకాణానికి వచ్చే ప్రజలతో స్నేహభావంతో ఉండాలని, తూనికల్లో తేడాలు, ఇష్టానుసారంగా వ్యవహరిస్తే గాని, అలాగే ఏమైనా ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## వై.వీ.యూకు ఐ.ఎస్.ఓ సర్టిఫికేట్లు పునరుద్దరణ

3లో







# నెక్ట్స్ ఏంటీ?

- అరవ ఎపిసోడ్ పై విచారణ
- జనసైనికుల అభిప్రాయ సేకరణ
- త్రిసభ్య కమిటీ ముందు హాజరైన కోడూరు ఎమ్మెల్యే
- తుది నిర్ణయం పవన్ దే,,

**రైల్వే కోడూరు,మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఎపిసోడ్ మంగళవారం రైల్వేకోడూరు రాజ్ కన్వెన్షన్ సెంటర్ కొనసాగింది. ప్రభుత్వ ఉద్యోగి వీణ ఆరోపణల నేపథ్యంలో జనసేన పార్టీ అధినేత అరవ శ్రీధర్ వ్యవహారాన్ని తేల్చేందుకు నియమించిన త్రిసభ్య కమిటీ మంగళవారం రైల్వేకోడూరులో జనసేన నాయకులు, ఎమ్మెల్యే వివరణ కోరుతూ వారిదగ్గర ఉన్న ఆధారాలను సేకరించారు. జనసేన నాయ కులకు తెలిసిన సమాచారంతోపాటు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యే తనదగ్గర ఉన్న ఆధారాలను కమిటీముందు సమర్పించారు.

### నెక్ట్స్ ఏంటి?

త్రిసభ్య కమిటీ విచారణ అనంతరం సేకరించిన ఆధారాలతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు నివేదిక సమర్పించే పరిస్థితుల్లో నెక్ట్స్ ఏంటి అని అందరి

మిగతా 2లో



# సీమ జలాల ద్రోహి జగన్ రెడ్డి...!




- జలదాతలు దివంగత ఎన్టీఆర్, చంద్రన్న
- ద్రోహం చేసిన పార్టీ దీక్షలు చేయడమా...!
- అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయి 39 మంది చావుకు కారణం ఎవరు
- ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయాలు చేసింది మీరు కాదా
- డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని రద్దు చేసింది ఎవరు
- ప్రాజెక్టుల ముసుగలో కోట్లు దండుకోన్నది వైసిపి వాళ్లు కాదా
- రాయలసీమ ప్రాజెక్టులకు చంద్రబ్రాబు రూ.20 వేల కోట్లు ఖర్చు చేశారు
- రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:**

గత వైసిపి పాలనలో రాయలసీమకు జగన్ మోహన్ రెడ్డి ద్రోహం చేసి నేడు దీక్షల పేరుతో ప్రజలను మభ్య పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు పేర్కొన్నారు. మంగళవారం గాలివీడు మార్గంలోని టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమకు జగన్ రెడ్డి కుటుంబం ద్రోహంచేస్తే నేడు టిడిపి ప్రభుత్వం న్యాయం చేసింద నేందుకు రాయలసీమలోని జిల్లాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలే అందుకు నిదర్శనం అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాయలసీమకు ఏం చేశామో వివరించి, రాయలసీమ రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చామో తేలియజేసి అప్పుడు పోతిరెడ్డిపాడు వద్ద వైసీపీ నాయకులు దీక్షలు చేస్తే బాగుంటుందన్నారు. రాయలసీమ ప్రజలకు మేలు చేసి ఉంటే ఈ స్థాయిలో ఓటమి చెంది ఉండేవారు కాదన్నారు. గండ్రేవుల, వేదవతి, ఆర్జీఎస్, బిటి ప్రాజెక్ట్ లాంటి 102 రాయలసీమ ప్రాజెక్టుల పనులను జగన్ ప్రభుత్వం ఎందుకు రద్దు చేసిందని ప్రశ్నించారు. గత 5 సంవత్సరాలలో 12 లక్షల కోట్ల బడ్జెట్లో రాయలసీమకు రూ.2 వేల కోట్లు కూడా

మిగతా 2లో



## సెంట్రల్ కిచెన్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

**చెన్నూరు మేజర్ న్యూస్:** డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న సెంట్రల్ కిచెన్ (వంటశాల) భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మంగళవారం సాయంత్రం పరిశీలించారు.నిర్మాణంలో ఉన్న భవనాన్ని అనువు అనువుగా పరిశీలించిన కలెక్టర్, భవన నిర్మాణానికి సంబంధించిన పలుఅంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. సుమారు రూ.38 లక్షల వ్యయంతో ఈ సెంట్రల్ కిచెన్ భవనాన్ని నిర్మిస్తున్నట్లు అధికారులు తెలిపారు.మండలంలోని మొత్తం 41 ప్రభుత్వ పాఠశాలలకు ఇక్కడి నుంచే మధ్యాహ్న భోజనం సరఫరా చేయాల్సి ఉండగా ఈ కేంద్రం ద్వారా మొత్తం 2419 మంది విద్యార్థులకు భోజనం అందజేయనున్నట్లు కలెక్టర్‌కు వివరించారు.భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని మరింతమంది విద్యార్థులకు భోజనం అందించే విధంగా సదుపాయాలు కల్పించాలని ప్రతి పని నాణ్యత ప్రమాణాలతో జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అలాగే సెంట్రల్ కిచెన్ భవనంలో ఫ్లోరింగ్‌కు ఉపయోగించే టైల్స్, వంట వండే బాయిలర్లు,వంట

మిగతా 2లో




## భూపేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన మైదుకూరు టీడీపీ నాయకులు

**మైదుకూరు మేజర్ న్యూస్:** కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా ప్రమాణస్వీకారం చేయబోతున్న చదిపిరాళ్ల భూపేష్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగురైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనపాల జగన్, మైదుకూరు సిండికేట్ బ్యాంకు చైర్మన్ పాశం మారుతి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు భూమిరెడ్డి రమణ.

## బీసీ గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**మైదుకూరు మేజర్ న్యూస్:** కడప జిల్లాలో మహాత్మ జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, విజయవాడ క్రింద పనిచేస్తున్న బాలికలకు గల వనిపెంట, గురుకుల స్కూల్ లో ఐదవ తరగతి, మరియు 6,7,8 తరగతుల మిగులు సీట్ల ప్రవేశాలకు గాను 04-02-2026 నుండి 04-03-2026 వరకు ఎఙజూఖజూఎఎషతీవఅం.ఖజూఎటం౦. అఅ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చుని కడప జిల్లా వనిపెంట ప్రిన్సిపాల్ వి. నిర్మల మేడం ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు ఆయా పాఠశాలల పని దినములలో వనిపెంట స్కూల్ అయినటువంటి మహాత్మ జ్యోతిబాపూలే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల నందు సంప్రదించగలరు.

## డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** అనంతపూర్ జిల్లా తాడిపత్రి పట్టణంలోని కాంచన ప్రైవేట్ హాస్పిటల్, సిబ్బంది మరియు డాక్టర్ పై దాడి చేసి ఆస్తి నష్టం కలిగించడం అమానుష అని పోరుమామిళ్ల ప్రైవేట్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని డాక్టర్ రామ్మోహన్ రెడ్డి హాస్పిటల్ ప్రాంగణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు మరియు వైద్యులు ఎంతో స్నేహపూర్వకంగా ఉండాలన్నారు. ఒక మనిషికి ఏదైనా ప్రమాదం జరిగి ఎమర్జెన్సీగా హాస్పిటల్ తీసుకెళ్ళినప్పుడు పేషంట్ బంధువులు ఎంతో సంయమనం పాటించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పేషెంట్ కు ట్రీట్మెంట్ చేయాలన్నప్పుడు పేషంట్ బంధువులతో మాట్లాడిన అనంతరం ట్రీట్మెంట్ చేయాలన్నారు.వ్యక్తి అనివార్య కారణాలవల్ల చనిపోయినప్పుడు దానికి డాక్టర్లే కారణం అని చెప్పకూడదని, డాక్టర్లు అందరూ దేవుళ్ళు కారు కదా అని తెలిపారు.ఏదైనా పొరపాటు జరిగినప్పుడు హాస్పిటల్, వారి సిబ్బంది, ఫర్నిచర్ మరియు డాక్టర్ల పైన దాడి చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇలా దాడులు జరగడం వలన అత్యవసర పరిస్థితుల్లో పేషెంట్ కు ట్రీట్మెంట్ చేయాలంటే ఆలోచించాల్సి వస్తుందని, దీనివలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని దీనిని ప్రతి ఒక్కరూ గమనించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాజేశ్వరి, బాలకృష్ణ రెడ్డి, రమణారెడ్డి, జనార్ధన్, రంగారెడ్డి, శశివర్ధన్ రెడ్డి, జయరాములు, సుధీర్, మృదుల, అఖిల లు పాల్గొన్నారు

## హద్దులు దాటుతున్న శంకర్ దాదా ఆర్ఎంపీలు

**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరులో హద్దులు దాటుతున్న శంకర్ దాదా ఆర్ఎంపీలు, శృతి మించి వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమడుతున్నారు. చిన్న గాయాలకు కట్లు కట్టడం జ్వరం వస్తే టాబ్లెట్ ఇవ్వడం వరకే పరిమితం కావలసిన ఆర్ఎంపీలు పరిమితి దాటుతున్నారు. ఎంబిబిఎస్ డాక్టర్లకు ఏజెంట్లుగా మారిన ఆర్ఎంపీ డాక్టర్లు. చిన్న రోగానికి కూడా ఎక్కువ డోస్ యాంటిబటిక్స్ రోగులకు ఇస్తున్న వైనం. ప్రథమ చికిత్స చేయమంటే మొత్తం చికిత్స మేమే చేస్తామంటున్న ఆర్ఎంపీలు. అసలు పట్టించుకోని వైద్యశాఖ అధికారులు. మైదుకూరులో సంఘాన్ని ఏర్పాటు చేసుకున్న ఆర్ఎంపీ వైద్యులు. రిజిస్టర్ మెడికల్ ప్రాక్టీషనర్గా రిజిస్టర్ కానీ ఆర్ఎంపీలే ఎక్కువ ఆర్ఎంపీ డాక్టర్లుగా చలామణి అవుతున్న వైనం.

## సీఐ బాల మధిలేటి ఆధ్వర్యంలో ఊటుకూరు సర్కిల్ వద్ద వాహన తనిఖీలు

**చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్:** చింతకొమ్మదిన్నె మండలంలోని ఊటుకూరు సర్కిల్ వద్ద సీఐ బాల మధిలేటి ఆధ్వర్యంలో బుధవారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలను నిలిపి వాటి పత్రాలను పరిశీలించారు.లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్ వంటి అవసరమైన పత్రాలు లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు పోలీసులు సూచనలు చేశారు. రహదారి భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం వంటి నియమాలను అమలు చేయాలని సీఐ బాల మధిలేటి వాహనదారులకు స్పష్టం చేశారు.ప్రజల భద్రతే లక్ష్యంగా ఇటువంటి వాహన తనిఖీలు కొనసాగుతాయని ఆయన తెలిపారు.ఈ తనిఖీ కార్యక్రమంలో సిఐ బాలమద్దిలేటి తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



## నెక్స్ట్ ఏంటి?

**(మొదటి పేజీ తరువాయి)**మదిలో మెదులుతుంది. ముఖ్యంగా ఎమ్మెల్యే వ్యక్తిగత వ్యవహారం పార్టీకి చుట్టుకోవడంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీసుకునే నిర్ణయం పై అందరిలోనూ ఉత్కంఠ నెలకొని ఉంది. విచారణకు హాజరైన ఎమ్మెల్యే కూడా పార్టీ ఏ నిర్ణయం తీసుకుంటుందో తనకు తెలియదని, నిర్ణయం తీసుకున్న తర్వాత తాను మాట్లాడుతానని ప్రకటించడంతో తదుపరి నిర్ణయం పవన్ నుండి ఎలా రాబోతుందో అని రైల్వే కోడూరు జనసేన నాయకులతో పాటు కూటమి నాయకులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

### సేకరించిన ఆధారాలు అధినేతకు సమర్పిస్తాం,,,

రైల్వే కోడూరు మండలం రాజ్ కన్వెన్షన్ లో జరిగిన జనసేన పార్టీ అధినేత నియమించిన త్రిసభ్య కమిటీ విచారణ అనంతరం సాయంత్రం విలేకరుల సమావేశంలో సభ్యుడు వరుణ్ మాట్లాడుతూ, ఈరోజు జరిగిన విచారణలో ప్రతి ఒక్కరితో మాట్లాడడం జరిగిందని ప్రతి ఒక్కరి అభిప్రాయాలు తీసుకున్నామని, ఎమ్మెల్యే శ్రీధర్ కూడా ఈరోజు విచారణకు రావడం జరిగిందని విచారణలో ప్రతి ఒక్కరు చెప్పిన డీటైల్డ్ రిపోర్టుని అధినేత పవన్ కళ్యాణ్ కు సమర్పించడం జరుగుతుందని, తర్వాత తుది నిర్ణయం జనసేన పార్టీ తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.





## సెంట్రల్ కిచెన్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

**(మొదటి పేజీ తరువాయి)**సమయంలో ఆవిరి వెలువడేందుకు వెంటిలేషన్ ఏర్పాట్లు,వంట పాత్రలు శుభ్రం చేసిన తరువాత వ్యర్థాల నిర్వహణ, కుక్కర్లు, వంట సామాగ్రి నిల్వ కోసం అలమరల ఏర్పాటు వంటి అంశాలపై పలు వివరాలు అడిగి తెలుసుకున్నారుఅధికారులు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా వివరించారు. సెంట్రల్ కిచెన్ భవన నిర్మాణ పనులపై కలెక్టర్ పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారని ప్రశ్నించగా అన్ని పనులు త్వరితగతిన పూర్తి చేసి భవనాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని అధికారులు కలెక్టర్‌కు తెలియజేశారు. ఈ భవనం జిల్లాకు రోల్ మోడల్‌గా నిలిచేలా సాంకేతిక ప్రమాణాలతో, బాధ్యతాయుతంగా పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా డీఈఓ షంషుద్దీన్,కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ రాజ్యలక్ష్మి,మండల తహసీల్దార్ సరస్వతి,ఎంఈఓలు గంగిరెడ్డి,సునీత, కొండపేట ఉన్నత పాఠశాల హెడ్‌మాస్టర్ రవికుమార్‌తో పాటు జిల్లా,మండల స్థాయి అధికారులు,విద్య, రెవెన్యూ, వెలుగు,ఇంజినీరింగ్ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీమలో జలాల ద్రోహి జగన్ రెడ్డి...!

**(మొదటి పేజీ తరువాయి)**ఖర్చు చేయలేదన్నారు. అంతేకాకుండా రాయలసీమ రైతులకు ఉపయోగకరమైన డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని ఎందుకు రద్దు చేశారని ప్రశ్నించారు. ఈ నాడు కూటమి ప్రభుత్వం డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని పునరుద్దరించి రైతులకు ఎంతో మేలు చేస్తున్నారని తెలిపారు. వైసిపి వాళ్ల స్వార్ధ రాజకీయాల వల్ల రాజంపేట అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోవడం జరిగి, 39 మంది చనిపోయారని, ఈ చావుకు ఎవ్వరు కారణం అని ప్రశ్నించారు. జగన్ పాలనలోనే ఆగిపోయిన రాయలసీమ లిఫ్టు కూటమి ప్రభుత్వం ఎలా అపివేస్తుందని ప్రశ్నించడం అర్థం కావడం లేదన్నారు. 2021లో ఆగిపోయిన లిఫ్ట్ నిర్మాణాలకు నాలుగేళ్లలో అనుమతులు ఎందుకు సాధించలేదని, జగన్ సీఎం హదాలో ప్రధాన మంత్రిని కలిశారు కానీ, ఏ నాడు అనుమతుల కోసం ప్రయత్నం చేయలేదన్నారు. రాయలసీమ లిఫ్ట్ పై ఎన్జీటీ స్టే విధిస్తే దానిపై జగన్ నాలుగేళ్లు కౌంటర్ అఫిడవిట్ వేయకపోగా, తన గురువు కేసీఆర్ ను కలసి రాయలసీమ లిఫ్ట్ ఎందుకు ఒప్పించలేక పోయారో ఈ రోజు శ్రీకాంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. ప్రాజెక్ట్ ముసుగులో కమీషన్లు దండుకోవడం ప్రాంతీయ చిచ్చు పాలనా వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మళ్లించేందుకు కేసీఆర్, జగన్ కలసి రాయలసీమ కు అన్యాయం చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ముచ్చుమర్రి ప్రాజెక్టు మొదటి దశ 13 పంపులను 2017 లో చంద్రబాబు జాతికి అంకితం చేస్తే వివాదాలు లేకుండా రోజుకు 3 టీఎంసీల నీరు తోడుకునే సదుపాయం ఉన్న ముచ్చుమర్రిని పోతిరెడ్డిపాడుకు లింక్ చేసినిర్మాణ వసులు చేసి ఉంటే నిజంగా సీమకు లబ్ది జరిగేదన్నారు. ఎన్జీటీ కూడా స్టే విధించేది కాదని, కానీ జగన్ రెడ్డి ఎందుకు ఈ పనులు చేయలేదన్నారు. చంద్రబాబుకు పేరు వస్తుందని ముచ్చుమర్రిని పాడుపెట్టి ముచ్చుమర్రి వంపులను నిరుపయోగం చేసింది జగన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. రాయలసీమ ప్రాజెక్టులకు చంద్రబాబు నాయుడు రూ.20 వేల కోట్లు ఖర్చు చేశారని పేర్కొన్నారు. నవ్యాంధ్రలో సీఎం చంద్రబాబు రాయలసీమ ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి రూ. 20 వేల కోట్లు ఖర్చు చేశారన్నారు. 2014-19 లో రూ.12,011కోట్లు ఖర్చు చేస్తే 19 నెలల్లో రూ.8 వేల కో ట్లు ఖర్చు చేశారన్నారు. హంద్రీనీవాకు రూ.3,870 కోట్లు ఖర్చు చేసి 3,500 సీమ జిల్లాల రైతులకు లబ్ది చేకూరిందన్నారు. చంద్రబాబునాయుడు 190 రోజుల్లోనే దాదాపు 40 టీఎంసీల నీటికి హంద్రీనీవా ద్వారా తరలించి రికార్డు సృష్టించారన్నారు. జగన్ హయాంలో ఒక్క రూపాయి కూడా సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతులకు ఇవ్వలేదన్నారు. గోరుకల్లుకు రూ.55.50 కోట్లు, శ్రీశైలం ప్రాజెక్టుకు రూ.203 కోట్లు, అలగనూరుకు రూ.36 కోట్లు నిధులు ఇచ్చిన ఘనత చంద్రబాబుదు దక్కుతుందన్నారు. రాయలసీమను హర్టీ కల్చర్ హబ్ గా, డ్రోన్ హబ్ గా. సోలార్ హబ్ గా తీర్చి దిద్దేందుకు చంద్రబాబు శ్రమిస్తున్నారన్నారు. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక వాడలు రూ.5 వేల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. జనం దృష్టిని మళ్లించేందుకు రాయలసీను లిఫ్ట్ పేరుతో జగన్ రెడ్డి డ్రామాలాడుతున్నారన్నారు. ఐగన్ రెడ్డి రాయలసీను ద్రోహి కాబట్టే ప్రజలు 11 సీట్లు ఇచ్చాడన్నది గుర్తు పెట్టుకుంటే నుంచిదన్నాడు.

## శేష వాహనంపై శ్రీ రంగనాథుడు



పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల శ్రీ రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారు భక్తులకు శేష వాహనంపై శ్రీదేవి భూదేవి సమేతులై దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పులివెందుల ఆర్యవైశ్య సంఘం వారు అధ్యక్షుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్వామివారికి ఉభయ దారులుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈరోజు స్వామివారికి పుల్లగూర వెంకటసుబ్బయ్య కుమారుడు సుధాకర్, భారతీ దంపతుల ఆధ్వర్యంలో ప్రసాదాన్ని భక్తులకు వితరణ కావించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ తేదీ రాత్రి బ్రాహ్మణపల్లి మహిళల తాళాల భజన కార్యక్రమం నిర్వహించారు. అలాగే రెండవ తేదీ రాత్రి 9 గంటలకు ప్రమీల భాగవతారించే హరికథ కాలక్షేపాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కె.వి రమణ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణంపై విజిలెన్స్ దాడులు



పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల వ్యవసాయ డివిజన్లోని పులివెందుల టౌన్ లో ఉన్న గురు బాలాజీ రైతు డిపో దుకాణంపై నిన్నటి తనిఖీలు భాగంగా ఈరోజు కూడా తనిఖీ చేయడం జరిగింది తనిఖీలో భాగంగా పురుగుమందులకు సంబంధించి స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేయనందున 1019150 రూపాయల విలువగల పురుగుమందులు, వాటి అమ్మకాలను నిలుపుదల చేయడం జరిగింది. అదే విధంగా విత్తనాలకు సంబంధించి స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేయనందున 696200 రూపాయల విత్తనాల అమ్మకపు నిలుపుదలను చేయడం జరిగింది. అదేవిధంగా ఎరువుల దుకాణంలో కాలం చెల్లిన బయో ఫెర్టిలైజర్స్ ఆరు కేసులను గుర్తించి మండల వ్యవసాయ అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ సేల్స్ టాక్స్ గీతా వాణి, విజిలెన్స్ సిఐ శివన్న, విజిలెన్స్ వ్యవసాయ అధికారి లక్ష్మణ్ కుమార్, విజిలెన్స్ కానిస్టేబుల్ రామకృష్ణ మరియు మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి పాల్గొన్నారు.

## వాహనంలో పేలిన గ్యాస్ సిలిండర్





మైదుకూరు మేజర్ న్యూస్: మైదుకూరు పట్టణం కడప రోడ్డులో ఓమ్ని వాహనం లో పేలిన గ్యాస్ సిలిండర్ వాహనానికి గ్యాస్ను నింపే క్రమంలో ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిపిన స్థానికులు. దగ్ధమైన వాహనం, రెండు ద్విచక్ర వాహనాలు త్రుటిలో తప్పిన పెను ప్రమాదం. ఈ ఘటనలో విద్యుత్ వైర్లు సైతం కాలి కింద పడ్డ వైనం. భయాందోళనకు గురైన స్థానికులు. హుటాహుటి సంఘటన స్థలానికి చేరుకున్న అర్బన్ సిఐ రమణారెడ్డి. ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పి అదుపు చేశారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యతో ఉత్తమ ఫలితాలు : ఎంపీడీవో హరి నారాయణ



ములకలచెరువు,మేజర్ న్యూస్: ములకలచెరువు మండలంలోని సోంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఎంపీడీవో హరినారాయణ ఆకస్మిక తనిఖీ చేసి టెన్త్ విద్యార్థుల క్లాసులో అధ్యాపకుడిగా మారారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించి ఉత్తమ ప్రతిభ కనబరిచితే నాలాంటి పెద్ద అధికారిగా ఎదుగుతారని విద్యార్థులకు హిత బోధ చేశారు. విద్యార్థుల విద్యా బోధన, పాఠశాల అధ్యాపకుల పనితీరు, మధ్యాహ్న భోజన సౌకర్యాల పై ఆరా తీసి టెన్త్ సబ్జెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించి సరైన సమాధానాలు రాబట్టుకున్నారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో కష్టపడి చదివి టెన్త్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేసి కుకింగ్ కమిటీ తోబాటు ఆధ్యాపక బృందాన్ని ప్రశంసించారు. ఆయన వెంట పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# వై.వీ.యూకు ఐ.ఎస్.ఓ సర్టిఫికేట్లు పునరుద్ధరణ



పెండ్లిమర్రి మేజర్ న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పని చేయడం. అభినంద నీయమని ఎమ్.హెచ్.వై.ఎం ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శివయ్య అన్నారు.. గత సంవత్సరం పొందిన ఐ. ఎస్. ఓ. సర్టిఫికెట్లను పరిశీలించారు. తాజాగా విశ్వవిద్యాలయంలోని అకడమిక్ అడ్మినిస్ట్రేషన్, గ్రీన్ ఎనర్జీ , రిసోర్స్ ప్రమాణాలను, వివిధ విభాగాలు పరిశీలించారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయంటూ ఐఎస్ఓ : 21001:2018 (క్వాలిటీ ఎడ్యుకేషన్), ఐ ఎస్ ఓ 14001: 2015 (ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్), ఐఎస్ఓ 50001:2018( ఎనర్జీ మేనేజ్మెంట్) సర్టిఫికెట్లను పునరుద్ధరించి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ రిజిస్ట్రార్ ఆచార్య పి పద్మ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి. శ్రీనివాస్ లకు అందజేశారు. విశ్వవిద్యాలయంలో నాణ్యత ప్రమాణాలు ఆదర్శనీయమంటూ ఎమ్.హెచ్.వై.ఎం ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శివయ్య తెలిపారు. ఇదే సందర్భంలో బాల బాలికల సమానత్వం పై విశ్వవిద్యాలయంలో విస్తృత అవగాహన పెంపొందిస్తున్నందుకు జెండర్ సెన్సిటైజేషన్ సర్టిఫికెట్, విద్య సేవలకు క్వాలిటీ రేటింగ్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా విద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ స్పందిస్తూ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ ప్రమాణాల మదింపు నిర్వహించడం ఆనందదాయకమన్నారు. ఇది భవిష్యత్తులో నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (ఎన్.ఎ.ఎ.సి) లో ఉన్నత గ్రేడ్ సాధించడానికి ఉపకరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆడిటింగ్ నిర్వహణలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఐ క్యు ఏసి డైరెక్టర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం శర్మ వారి బృందాన్ని వి.సి అభినందించారు. ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్ష అభియాన్ (పీఎం ఉష) నిధులతో అకడమిక్ ఆడిటింగ్ నిర్వహించడం అభినందనీయమని ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ టి. చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల డీన్లు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, డైరెక్ట్ రేట్ ఆఫ్ అడ్మిషన్, ఐక్యూఎసీ ప్రతినిధుల బృందం, పి ఆర్ సెల్ డైరెక్టర్ పలువురు ప్రొఫెసర్లు పాల్గొన్నారు.







# రామనపల్లిలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం

### -రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన

చెన్నూరు మేజర్ న్యూస్: మండలంలోని రామనపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి సుచిత్ర పాల్గొని మాట్లాడుతూ వరి పంటలో మోతాదుకు మించి యూరియా వినియోగించడం వల్ల చీడపీడలు పెరిగి సాగు ఖర్చులు అధికమవుతున్నాయని తెలిపారు. భూమిలో మొక్కలకు అందని రూపంలో ఉన్న ఫాస్ఫరస్, పొటాష్ను కరిగించే ఫాస్ఫరస్ సొల్యూబిలైజింగ్, పొటాష్ సొల్యూబిలైజింగ్ బ్యాక్టీరియాను వినియోగించడం ద్వారా భూసారం పెరిగి కాలుష్యం తగ్గుతుందని సూచించారు. అనంతరం ఉద్యాన శాఖ అధికారి సి.రామకృష్ణ మాట్లాడుతూ ఉద్యాన శాఖ పరిధిలో వెదురు సాగుకు నేషనల్ బాంబూ మిషన్ ద్వారా హెక్టారుకు మొదటి ఏడాది రూ.36 వేల రాయితీ, రెండో ఏడాది రూ.24 వేల రాయితీ అందుబాటులో ఉందని వివరించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి కె.శ్రీదేవి మాట్లాడుతూ వరి పంటలో అగ్గి తెగులు,ఆకు మచ్చ తెగులు గమనించబడుతున్నాయని తెలిపారు. తెగుళ్ల తీవ్రతను బట్టి తగిన శిలీంధ్ర నాశకాలను వినియోగించాలని రైతులకు సూచించారు. అలాగే పొలంలో రెక్కల పురుగులు గమనించిన సమయంలో అవి గుడ్లు పెట్టేందుకు తిరుగుతాయని ఆ దశలో లీటర్ నీటికి 5 మిల్లీలీటర్ల వేపనూనె కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. 1500 పీపీఎం వేపనూనె లీటరు రూ.448/-కు సబ్సిడీపై అందుబాటులో ఉందని వెల్లడించారు. అలాగే ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన యూనిట్ ఇంచార్జి వెంకటయ్య, శ్రీనివాసులు రైతులకు జీవామృతం తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన శాఖ అసిస్టెంట్ వసంతతోపాటు రైతులు పాల్గొన్నారు.

# పాసులు ఇచ్చారు - బస్సులు తీసేసారు

### -పోత్తపి గ్రామ ప్రజల ఆవేదన

నందలూరు మేజర్ న్యూస్: నందలూరు మండలం లోని పొత్తపి గ్రామం నకు గత కొద్ది రోజులుగా బస్సు సర్వీసు నిలిపివేయడం జరిగిందని ఎంపీపీ కి వినతి పత్రం అందజేశారు. దీనికి స్పందించిన ఎంపీపీ ఫోన్ ద్వారా డిఎం తో మాట్లాడి నందలూరు: రాజంపేట డిపో నుంచి పొత్తపి గ్రామానికి ఉదయం ఎనిమిది గంటలకు బస్ సర్వీస్ కావాలని చాలా కాలం గా పొత్తపికి ఎనిమిది గంటల బస్సు సర్వీస్ తిరుగుతూ ఉన్నది. ఈ బస్సు వల్ల ఈడిగ పల్లె, మదనమోహన్పురం, చింతకాయలపల్లి ,కుందా నెల్లూరు, బలిజపల్లి ,మిద్దెల ,పోత్త పి ,అనేక గ్రామాల విద్యార్థులకు ఉపయోగపడుతూ ఉన్నది ప్రస్తుతం సంక్రాంతి నుంచి బస్సును నిలిపివేయడం జరిగింది దాని కారణంగా అక్కడ బస్ పాసులు తీసుకున్న విద్యార్థులు చాలామంది అనేక ఇబ్బందులు పడినారు బస్ సర్వీసు నిలిపివేయడం వల్ల పోత్త పి హైస్కూల్ కు వెళ్లే విద్యార్థులు స్కూల్ కు వెళ్లలేక ఇబ్బంది పడు తున్నారు .అలాగే అక్కడ నుండి నందలూరు కాలేజీకి వెళ్లే విద్యార్థులు కాలేజీ కి రాలేక ఆటో వాళ్లకు డబ్బులు ఇవ్వలేక సరైన సమయానికి చేరుకోలేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పుడు కాలేజీ పిల్లలకు ప్రాక్టికల్స్ ఎగ్జామ్ మరియు అన్యువల్ ఎగ్జామ్ కూడా త్వరలో జరగబోతున్నాయి కావున ఇటువంటి పరిస్థితుల్లో ఆర్టీసీ వారు గమనించాల్సింది పోయి ఉన్న సర్వీసును తీసేయడం పట్ల అక్కడ ఉన్న విద్యార్థి తల్లిదండ్రులు అనేకమంది బాధపడుతున్నారు. విద్యార్థి తల్లిదండ్రులు వినతిపత్రం ద్వారా తెలిపారు అని అన్నడం తో.వెంటనే స్పందించి అందుకు మేనేజర్ వారు రేపటి నుండే బస్ సర్వీస్ ను వేయగలమని మాటిచ్చారు ఈ కార్యక్రమంలో పోత్తపి చంద్ర ,గంగి నాయుడు, వెంకటయ్య, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు



# దొంగతనాలకు పాల్పడే ముఠా అరెస్ట్



■ రూ. 36, లక్షల విలువగల బంగారు స్వాధీనం ■ వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** యర్రగుంట్ల మండలం, చిలమకూరు గ్రామం లో నివాసం ఉంటూ నాలుగు రోడ్ల కూడలిలో కిరాణ దుకాణం నడుపుకొంటూన్న దుద్దే రమేష్ శెట్టి ఇంట్లో గత సంవత్సరం డిసెంబర్ నెల 21వ తేదీన అక్రమంగా ప్రవేశించి బీరువా లో ఉన్న బంగారు ఆభరణాలు దొంగలించిన దొంగలను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి దొంగ సొత్తు ను ఎర్రగుంట్ల పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ మీడియా కు వివరాలు తెలిపారు. మంగళవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయం లో మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు.ముద్దాయిలు చదువు మానేసి, చెడు వ్యసనాలకు బానిసై జులాయి గా తిరుగుతూ జన సంచారం తక్కువ ఉన్న ప్రాంతాలలో గత కొంత కాలంగా గ్రామం నందు చిన్న చిన్న దొంగతనాలు పాల్పడేవారని తెలిపారు. ఇందులో భాగంగా కుట్ర పన్ని గత కొద్ది రోజులుగా నాలుగు రోడ్ల కూడలిలో కిరాణ దుకాణం నడుపుకొంటూన్న దుద్దే రమేష్ శెట్టి, కుటుంబ సభ్యుల కదలికలు ఇంటిని గమనిస్తూ, రమేష్ ఇంటికి తాళం వేసి అంగడి వద్దకు వెళ్ళగా, గత కొన్ని రోజుల నుండి గమనిస్తున్న వీరు ఇదే అధునుగా భావించి గత సంవత్సరం డిసెంబర్ నెల 21 వ తేది న రాత్రి సుమారు 7.00 నుండి 7.30 గంటల సమయంలో ముద్దాయిలు మరియు మరొక బాల నేరస్థుడు ఇంటి తలుపుల గడియను బండలను కట్ చేసే కట్టింగ్ మిషేన్ ద్వార కట్టింగ్ చేసి, ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న సుమారు 210 గ్రాముల బంగారు ఆభరణాలను దొంగలించారని అన్నారు. దొంగత నానికి పాల్పడ్డ కేసులో నలుగురు ముద్దాయిలు ఉండగా వారిలో ఇద్దరు బాలనాగరస్తులు ఉన్నారని తెలిపారు. చిలముకూరు గ్రామానికి చెందిన ఎట్టి విజయపాల్ (19) అదే ప్రాంతానికి చెందిన షేక్ బైబుల్లి(19) తన ఇంట్లో దొంగతనం జరిగిందన్న విషయమై రమేష్ ఎర్రగుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో యర్రగుంట్ల పోలీస్ స్టేషన్ సీఐ విశ్వనాథ రెడ్డి, ఎస్సై నాగ మురళి తన సిబ్బందితో ప్రత్యేక బృందంగా ఏర్పడిఖచ్చితమైనసమాచారంతో వీరిని యర్రగుంట్ల మండలం, ముద్దనూరు కడప మెయిన్ రోడ్డు మాలేపాడు క్రాస్ వద్ద సోమవారం ముద్దాయిలను పట్టుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు.



# పోలీస్ సంక్షేమానికి పెద్దపీట

డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ఎస్పి





**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** కడప జిల్లాలో క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది, వారి కుటుంబాలకు ఎటువంటి ఆపద కలిగినా తాను అండగా ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తానని జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ హామీ ఇచ్చారు. మంగళవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలోని మిని కాన్ఫరెన్స్ హాలులోజిల్లా ఎస్పీ ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ అధికారుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర పోలీస్ డైరీ 2026 ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసు సిబ్బందికి ఉపయోగపడే ప్రభుత్వ ఉత్తర్వులు, సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ శాఖాపరమైన సంక్షేమ పథకాలపై సమగ్ర సమాచారాన్ని ఈ డైరీ ద్వారా సిబ్బందికి అందజేయడం పై పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులనుఅభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. ప్రకాష్ బాబు , జమ్మలమడుగు డి.ఎస్.పి కె.వెం కటేశ్వర రావు , ఆర్.ఐ సోమశేఖర్‌నాయక్, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు దూలం సురేష్,రాష్ట్రఉపాధ్యక్షుడు ఉప్పుశంకర్, స్టేట్ కోఆప్షన్ మెంబర్ షఫీఉల్లా, ఈసీమెంబర్స్‌మాధవీలత,ఏప్రిన్,సభ్యులు రామస్వామిరాజు, పాల్గొన్నారు.

# గంజాయి ముఠా గుట్టురట్టు చేసిన పోలీసులు

■ పొలంలో గంజాయి సాగు...బి.కొత్తకోటలో విక్రయం ■ వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాలో గంజాయి సాగు చేస్తూ,విక్రయిస్తున్న ఒక భారీ ముఠా ఆటకట్టించారు పోలీసులు. మంగళవారం మదనపల్లి డిఎస్పీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ కేసు వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా పీటీఎం మండలం మల్లెల గ్రామానికి చెందిన వెంకటరమణారెడ్డి అనే వ్యక్తి తన పొలంలో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి సాగు చేస్తున్నాడు.ఆ పంటను డబ్బు ఆశ చూపి సురేంద్ర,అఫ్రీద్,పురుషోత్తం,ఆదిల్ అనే యువకుల ద్వారా మార్కెట్లోకి తరలిస్తున్నాడు. సమాచారం అందుకున్న బి.కొత్తకోట పోలీసులు నిఘా ఉంచి,ముఠా సభ్యులను రెడ్ హ్యాండెడుగా పట్టుకున్నారు.వారి వద్ద నుండి రూ.10 లక్షల విలువైన10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని ఎన్.డి.పిఎస్ చట్టం కింద కఠినమైన సెక్షన్లతో కేసులు నమోదు చేశారు.యువత భవిష్యత్తును చిన్నాభిన్నం చేసి మత్తుపదార్థాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు.సాగు చేసినా,అమ్మినా జైలు శిక్ష తప్పదని ఎస్పీ హెచ్చరించారు.ఈ ఆపరేషన్‌లో ప్రతిభకనబరిచినమదనపల్లి డిఎస్పీ మహేంద్ర, బి.కొత్తకోట సీఐగోపాల్‌రెడ్డి,క్రైమ్ ఇన్స్‌పెక్టర్ చంద్ర శేఖర్ పోలీసు బృందాన్ని ఎస్పీ అభినందించారు.



# మద్దిరేవుల పంచాయతీ కార్యదర్శికి అభినందనలు



**లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్;** లక్కిరెడ్డిపల్లె మండలంలోని మద్దిరే వుల గ్రామ పంచాయతీ కార్యదర్శికగా పని చేస్తున్న రజనీష్ రెడ్డి రాష్ట్ర పంచా యతీ రాజ్ కమీషనర్ కృష్ణ తేజ ఐఏఎస్ కార్యాలయంలో అభినందనలు తెలియజేశారు. వివరాల్లోకి వెళితే పంచాయితీ కార్యదర్శిగా పని చేస్తున్న ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన సంస్కరణలులో భాగంగా ఐవీఆర్ ఎస్, శానిటేషన్ , ఇంటి పన్నుల చెల్లింపు స్వచ్ఛ రథం పై ఏ. ఐ టెక్నాలజీ ఉపయోగించి తయారు చేసిన విజనరీ డాక్యుమెంట్‌పై టెక్నాలజీని ఉపయోగించి గ్రామీణులకు ప్రభుత్వ ఉద్దేశాన్ని చేరవేయడం తో ఈ అరుదైన సదరు ఉద్యోగి గతంలో కూడా టీవీఎస్‌వాహనంను త్రిచక్రవాహనట్రాలీని అనుసంధానించి వినూత్నంగా చెత్త సేకరణ వాహనం రూపొందించడం, పల్లె నిద్ర కార్యక్రమాలు స్వచ్ఛందంగానిర్వహించిగ్రామీణులకు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై అవగాహన కల్పించడం వంటివి చేయడం వలన ఈ గౌరవం దక్కింది.

# పుల్లారెడ్డిపేటలో కరెంటోళ్ల జనబాట – లోపాల తక్షణ సరిదిద్దు



గ్రామంలో పర్యటించిన ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ రమణ

**వల్లూరు మేజర్‌న్యూస్ :** ఏపీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కరెంటోళ్ల జనబాట కార్యక్రమంలో భాగంగా కడప సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్. రమణ వల్లూరు మండలంలోని పుల్లారెడ్డిపేట గ్రామాన్ని మంగళవారం పరిశీలించారు, ఈ సందర్భంగా గ్రామంలోని విద్యుత్ వ్యవస్థను సమగ్రంగా పరిశీలించిన ఆయన మొత్తం 5 లోపాలను గుర్తించారు, గుర్తించిన లోపాల్లో మూడు ఎల్‌టీ కేబుల్స్‌కు సంబంధించినవిగా, రెండు చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లకు మొక్కలు అల్లుకుని ప్రమాదకర స్థితిలో ఉన్నట్లు గుర్తించామని తెలిపారు, ఈ లోపాలను వెంటనే సరిచేయడం జరిగిందని అధికారులు వెల్లడించారు, అనంతరం ఎస్ ఈ ఎస్. రమణ గ్రామంలో పర్యటించి గ్రామస్తులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి విద్యుత్ సమస్యలను తెలుసుకున్నారు, సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు ద్వారా ఉచిత విద్యుత్ పొందే అవకాశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారులు వినూత్న రీతిలో పనిచేస్తున్నారని ఆయన తెలిపారు, ఇకపై ప్రతి మంగళవారం మరియు శుక్రవారం అధికారులు మారుమూల గ్రామాలకు స్వయంగా వెళ్లి తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు తదితర విద్యుత్ వ్యవస్థ లోపాలను గుర్తించి తక్షణమే పరిష్కరిస్తామని చెప్పారు, పుల్లారెడ్డిపేట గ్రామంలో 24 గంటల త్రీ ఫేస్ విద్యుత్ వ్యవస్థ అమలులో ఉండటంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని తక్షణ పరిష్కారం చూపడం ఏపీ ఎస్పీడీసీఎల్ ప్రజా సేవా నిబద్ధతను ప్రతిబింబిస్తోందని ఎస్. రమణ పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో వల్లూరు అసిస్టెంట్ ఇంజనీర్ లావణ్యతో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు..



# ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ

జిల్లా వ్యవసాయ అధికారి బి చంద్ర నాయక్

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని వ్యవసాయ ఇన్పుట్ డీలర్స్ రైతు సేవ కేంద్రాల యొక్క ఎరువుల పంపిణీ క్షేత్రస్థాయిలో ఎలా జరుగుతుంది అని జిల్లా వ్యవసాయ అధికారి బి చంద్ర నాయక్ ఆకస్మిక. తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దుకాణదారుల తో మాట్లాడుతూ,, ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ రేట్ 267.5 మాత్రమే విక్రయించాలని, తమ వద్ద ఉన్న స్టాక్ వివరాలు రైతులకు కనబడేలా స్టాక్ బోర్డు నందు చూపించాలని తెలియజేశారు. తదుపరి రైతులతో మాట్లాడుతూ విలువలను దఫాలు వారీగా అందజేస్తుంది కావున రైతులు ఎవరు కంగారు పడాల్సిన అవసరం లేదని అందరికీ సరిపడా యూరియా నిల్వలు జిల్లాలో ఉన్నాయని తెలియజేశారు. వెల్లటూరు లోని ఎరువులు దుకాణాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు, పెండింగ్ లో ఉన్న ఐదీ త్వరితగతిన పూర్తి చేయాలని తద్వారా సంబంధిత డీలర్లకు స్టాక్స్ వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.అరవింద నాయక్ ,ఏ. ఈ. వో. గంగాధర్ ,రైతులు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు..



# ఏపీలో శాంతి భద్రతలు విఫలం

– కేంద్రం జోక్యం కావాలని...వైఎస్ఆర్‌సీపీ ఎంపీల డిమాండ్



**పీలేరు మేజర్‌న్యూస్ :** ఢిల్లీ పార్లమెంటు ఆవరణంలోనిరసన తెలిపిన వైఎస్ఆర్‌సీపీ ఎంపీలు కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు లక్ష్యంగా దాడులు, అక్రమ కేసులు పెరిగిపోయాయని , శాంతి భద్రతలు విఫలమయ్యాయని వైఎస్ఆర్‌సీపీ ఎంపీలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఢిల్లీ పార్లమెంటు ఆవరణంలో ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఇళ్లు, కార్లు తగులబెట్టడం, తప్పుడు కేసులు నమోదు చేసి వేధించడం వంటి దుశ్చర్యలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయని తెలిపారు. రాజ్యాంగ పాలనకు బదులు సొంతంగా రూపొందించుకున్న 'రెడ్ బుక్ రాజ్యాంగం'ను అమలు చేస్తున్నట్లుగా పరిస్థితి మారిందని, దీనివల్ల ప్రజలకు, ప్రతిపక్షాలకు న్యాయం పూర్తిగా దూరమైందని తీవ్రంగా విమర్శించారు. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్, విడదల రజిని ఇళ్లపై జరిగిన దాడులను ప్రస్తావిస్తూ, ఇవి కూటమి ప్రభుత్వ ప్రతీకార రాజకీయాలకు స్పష్టమైన నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని, పోలీసులు నిస్సహాయ స్థితిలో అధికార పార్టీకిఅనుకూలంగావ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ పరిస్థితిపై ప్రధాని, కేంద్ర హోం మంత్రి వెంటనే జోక్యం చేసుకుని ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతలను పునరుద్ధరించాల్సిన బాధ్యత వారిపై ఉన్నదని వైఎస్ఆర్‌సీపీ ఎంపిలు డిమాండ్ చేశారు

## మిట్స్ వర్శిటీలో విద్యుత్ ఉత్పత్తి,సరఫరా అంశాలపై అవగాహన సదస్సు

- హాజరైన కలికిరి సబ్ స్టేషన్ ఏపీ ట్రాన్స్‌కో ఏఈ ఎస్.వి.మహేష్



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లో గల మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం వారు మంగళవారం విద్యార్థులకు విద్యుత్ ఉత్పత్తి మరియు సరఫరా అంశాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలికిరి సబ్ స్టేషన్ ఏపీ ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.వి మహేష్ బాబు పాల్గొని విద్యుత్ ఉత్పత్తి నుంచి గ్రిడ్ వరకు జరిగే ప్రక్రియలు,ఏపీ జెన్‌కో,ఏపీ డిస్కమ్,ఏపీ ట్రాన్స్‌కో శాఖల విధులు,11 కే.వి,33 కే.వి,130,220 ,400 కే.వి.టవర్ల గుర్తింపు వంటి అంశాలపై అవగాహన కల్పించారు.సబ్‌స్టేషన్లు,హైటెన్షన్ టవర్లు,వోల్టేజ్ స్థాయిలపై అవగాహన పెంచు కోవడంద్వారా పరిశ్రమల్లో ఉపయోగించే నిజమైన సాంకేతికతను అర్థం చేసుకోగలుగుతార న్నారు. అల్ట్రా హైవోల్టేజ్ (యు.హెచ్.టి) సబ్‌స్టేషన్లు ఎక్కువదూరాలకు భారీగా విద్యుత్‌ను సమర్థ వంతంగా ప్రసారం చేయడంలో ముఖ్యమని, పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో 765 కే.వి ఏసీ లేదా 800 కే.వి. హెచ్‌వీడీసీ అల్ట్రా హెవీ టెన్షన్ సాంకేతికత అవసరమైందని,అధిక వోల్టేజ్ వల్ల నష్టాలు తగ్గిసామర్థ్యం పెరుగుతుందని తెలిపారు .ఈ అంశాలపై పట్టు సాధించడం వల్ల గ్రిడ్ సిస్టమ్,పవర్ క్వాలిటీ,నష్టాల నియంత్రణ వంటి కీలక విషయాల్లో నైపుణ్యం పెరిగి,భవిష్యత్తులో పవర్‌ఇంజనీర్,డిజైన్ ఇంజనీర్,నిర్వహణ ఇంజనీర్ వంటి పాత్రల్లో రాణించే అవకాశం లభిస్తుంద న్నారు.విద్యార్థులు పరిశ్రమల సందర్శనలో భాగంగా సమీప విద్యుత్ కేంద్రాలను సందర్శించడం ద్వారా విద్యుత్ పరికరాల వాస్తవ పనితీరుపై అవగాహన పెంచుకోవచ్చని తెలిపారు. అలాగే ఏపీ జెన్‌కో,ట్రాన్స్‌కో,డిస్కమ్ వంటి విద్యుత్ శాఖల పనితీరు తెలుసుకోవడం ద్వారా ప్రభుత్వ,ప్రైవేట్ రంగాల్లో ఉన్న ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు నన్నారు.ఈ కార్యక్రమంలో డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ దీపాంకర్ రాయ్,ఈ.ఈ.ఈ విభాగాధిపతి డాక్టర్ ఎ.వి.పవన్ కుమార్, కో-ఆర్డినేటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.ఎస్. బాలాజీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## యువతకు ప్రాధాన్యత కల్పించండి

- టిడిపి అధ్యక్షునికి ఘన సన్మానం



**వేంపల్లె మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీకి సంబంధించిన పదవుల్లో యువతకు ప్రాధాన్యత కల్పించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ సుబ్బారామి రెడ్డిని కోరారు. మంగళవారం జమ్మలమడుగులోని పార్టీ కార్యాలయంలో వేంపల్లెకు చెందిన తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి,అహ్మద్అలి(సెట్)లు,జిల్లా అధ్యక్షుడిని కలిశారు. అనంతరం శాలువతో ఘనంగా సత్కరించారు. పార్టీ కల్పించే దిశగా యువతకు అధిక ప్రాధాన్యతకల్పిస్తూఆయా పదవులు కట్టబెట్టాలని కోరారు. దీంతో స్పందించిన ఆయన పార్లమెంటరీ సంబంధిత పదవుల్లో యువతకు అవకాశం కల్పిస్తా మనిహామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి యువత శ్రమించాలని సూచించారు.

# సంకల్పయాత్రకు సంఘీభావం

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** తనదైన సహజ శైలిలో సంచలనమైన వ్యాఖ్యలతో తరుచూ వార్తల్లో నిలుస్తూ, అభిమానాన్ని కేవలం మాటలకే పరిమితం చేయకుండా చేతుల్లో చూపించే వ్యక్తి, తనకు నచ్చిన విషయం యేదైనా నిర్మొహమాటంగా బహిరంగంగా మాట్లాడే దమ్మున్న మనిషి, ప్రముఖ నిర్మాత, చలనచిత్ర నటులు బండ్ల గణేష్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని గత వైసిపి ప్రభుత్వంలో వైయస్. జగన్ చేసిన అక్రమ నిర్బంధంపై ఎంతో ఆవేదనకు గురై నారా చంద్రబాబు నాయుడు విడుదలై తిరిగి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా గెలిస్తే తాను కాలినడకన తిరుమలకు వస్తానని శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని మొక్కుకోవడం, భగవంతుడు ఆయన మొర ఆలకించి మన రాష్ట్రానికి పట్టిన చీకట్లను పారద్రోలి అఖండ ప్రజాదరణతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో బండ్ల గణేష్ తన మొక్కుబడిని సంకల్ప యాత్ర ద్వారా తీర్చుకుంటూ ఆ దేవదేవుని తొలిగడప అయిన మన కడపజిల్లాలోనికి ప్రవేశించిన శుభసందర్భంగా ఆయనకు నందమూరి యువసేవా సమితి ఆధ్వర్యంలో శాలువా కప్పి, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి చిత్రపటంతో స్వాగతం పలికి, బాబుతో నేను సైతం అంటూ కరపత్రాలతో సంఘీభావం తెలిపారు. సనాతన హైందవ ధర్మంలో భగవంతుని అనుగ్రహం కోసం పాదయాత్ర కూడా ఒక ప్రక్రియగా అన్నమయ్య, ఆదిశంకరాచార్యులు లాంటి మహనీయుల్ని ఆదర్శంగా తీసుకుని సాగుతున్న సంకల్ప యాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకుని ఆ తిరుమలేశుని



కరుణాకటాక్షాలు బండ్ల గణేష్ కి, వారి కుటుంబ సభ్యులకు,వారిపరివారానికి ఎల్లవేళలా వుండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, ప్రొద్దుటూరు నియోజకవర్గ సిబియన్ ఆర్మీ కో-ఆర్డినేటర్ సిజె.వెంకట సుబ్బయ్య, నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, కార్యదర్శులు తాటి సుధాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి నేత జన్మదిన వేడుకలు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత దేశం వెంకట సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక సుబ్బారెడ్డి మెడికల్ షాప్ నందు నాయకులు కేక్ కట్ చేసి వేడుకలు చేపట్టారు. అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, మంచి రాజకీయ భవిష్యత్తుతో ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, మల్లంగి భాస్కర్ రెడ్డి, పోతిరెడ్డి శివ, పాములూరు మహబూబ్ బాషా, అమర్నాథరెడ్డి, గండి దేవస్థానం మాజీ చైర్మన్ వెంకటరమణ, రామగంగిరెడ్డి, నాగిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించడం నా అదృష్టం

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రాయచోటి పట్టణంలో ఆవిష్కరించడం నా అదృష్టమని రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి అన్నారు. రాయచోటిలో ప్రజా సంఘాలు రాయచోటి తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసుకున్న అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మంత్రి మండిపల్లి మంగళవారం ఉదయం ముఖ్యఅతిథిగా పాల్గొని విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగసృష్టికర్తఅయిన అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చడానికిప్రతిఒక్కరూ కంకణం కట్టుకోవాలని ఇలాంటి వారి విగ్రహాలు ఎన్ని పెట్టిన తక్కువేనని అంబేద్కర్ తన కుటుంబ బాగోగులు కూడా చూసుకోకుండా దేశం కోసం సర్వం త్యాగం చేశారని ఇలాంటి మహనీయుల అడుగుజాడల్లో నడిచి ఒక మంచి సమాజాన్ని మనం నిర్మించు కోవాలనిఆయనఅన్నారు.మనుషుల మధ్య జాతుల మధ్య మతాల మధ్య ఏర్పడే ఏ సమస్యకైనా పరిష్కారాన్ని చూపే విధంగా మనుషులందరూ సమాన హక్కుల అనుభవించే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచన చేశారని ఆయన అన్నారు. అంటరానితనం అమానుషమని అలుపెరగని పోరాటం అంబేద్కర్ చేశారని, దేశంలోనూరాష్ట్రాలలోనూకార్యనిర్వాహక వ్యవస్థలు ఎలా నడవాలి ఆ వ్యవస్థలు తప్పులు చేస్తే న్యాయవ్యవస్థ ఎలాంటి చర్యలు తీసుకోవాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎలా నడవాలి ఇలాంటి విషయాలన్నీ కూడా ప్రపంచంలో ఏ రాజ్యాంగంలో లేని విధంగా భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించారని ఆయన కొనియాడారు. అమెరికా పార్లమెంటులో సైతం అంబేద్కర్ విగ్రహాన్ని పెడుతుంటే రాయచోటిలో ప్రజా సంఘాలు తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో పెట్టుకున్న అంబేద్కర్ విగ్రహాన్ని గత ప్రభుత్వం దాచిపెట్టి ఎక్కడ ఉందో కూడా చెప్పకుండా వారిని సతాయించారని భారతరత్న విగ్రహాన్ని ఎమ్మార్వో ఆఫీస్‌లో దాచిపెట్టి అవమానపరిచారని ఆయన గత ప్రభుత్వాన్ని విమర్శించారు. గత ప్రభుత్వం ఎక్కడ నుండి అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించారో అదే స్థలములో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఎన్నికల సందర్భంగా తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని ఆయన అన్నారు. అంతకుముందు సభ అధ్యక్షత వహించిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్షులు టి. ఈశ్వర్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పుడు కూడా రాయచోటికి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన ఎవ్వరూ కూడా అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు డిమాండ్ తీర్చలేకపోయారని అది మండపల్లి రాంప్రసాద్ రెడ్డి కే దక్కిందని ఆయన అన్నారు. మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఎక్కడైతే అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించారు అదే స్థానంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తన హామీలు నిలబెట్టు కున్నందుకు మంత్రి మండిపల్లికి ప్రజాసంఘాలు రుణపడి ఉంటాయని ఈశ్వర్ అన్నాడు. ఈ కార్యక్రమంలోవిగ్రహావిష్కరణకమిటీ నాయకులు రామాంజనేయులు ఏజీఎం రమణయ్య జీవా నందం గిరిబాబుయాదవ్టిడిపి నాయకులు విశ్వనాథ నాయక్ న్యాయవాది రెడ్డయ్య నాగ ముని చల్లారెడ్డయ్య బీవీ రమణ మల్లికార్జున ఇలియాస్ భాష శ్రీనివాసులు రమేష్ భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర కార్యదర్శి పల్లం తాతయ్య రెడ్డప్ప మారుతి జగన్మోహన్ హరిబాబు ఎమ్మార్పీఎస్ నాయకులు సురేష్ రామచంద్ర రోశయ్య ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు.



## తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఆశీస్సులతో శివాలయ చైర్మన్ వంగల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో 5 వ సారి శ్రీవారి భక్తులు ప్రొద్దుటూరు నుండి తిరుమలకు పాదయాత్ర పూర్తి చేసి మంగళవారం శ్రీవారి భక్తులతో కలిసి తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న నేపథ్యంలో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి కూడా వారితో పాటు దర్శనానికి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, మెట్టుపల్లె రామచంద్రా రెడ్డి, అనురాధమ్మ దంపతులు, శివాలయం చైర్మన్ వంగల నారాయణరెడ్డి, యోగివేమన ఇంజనీరింగ్ కళాశాల నాన్ టీచింగ్ యూనియన్ అధ్యక్షులు రసూల్ గౌస్ తదితరులు వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.



## నడిమిచేర్ల గ్రామపంచాయతీని తనిఖీ చేసిన ఎంపీడీవో భాను ప్రసాద్





**కలకడ మేజర్‌న్యూస్ :** నడిమిచేర్ల గ్రామపంచాయతీ పరిధిలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సంపద కేంద్రంలో ఫెన్సింగ్,నీటిసౌకర్యం ,విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయవలెనని, తడి చెత్తను పూర్తి స్థాయిలో ప్రాసెస్ చేయవలెనని పంచాయతీ కార్యదర్శికి సూచించడం అయినది. అలాగే సచివాలయాన్ని సందర్శించడం జరిగింది అన్ని సర్వేలు రివ్యూ చేయడంజరిగింది.రోజువారీ ప్రగతి తో అన్ని సర్వేలు పూర్తి చేయాలని ఆదేశించడంఅయినది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి రవీంద్రనాయక్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తాం

మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుగుట్ల మధుసూదన్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో గల రాజారెడ్డి కాలనీలో పరిధిలో నూతన దేవాలయానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుగుట్ల మధుసూదన్ రెడ్డి స్పష్టం చేశారు. దేవాలయాలు కేవలం ఆరాధన స్థలాలే కాకుండా గ్రామీణ సంస్కృతి,సంప్రదాయాలకుప్రతీకలుగానిలుస్తాయనిదేవాలయాల నిర్మాణంతో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, భక్తుల మనసుల్లో శాంతి, భక్తి భావనలు పెంపొందుతాయని ఆ ప్రాంతంఒక ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు అవసరమైన సహాయసహకారాలుఅందిస్తానని హామీఇచ్చారు. ఆలయ నిర్మాణానికి చొరవ చూపుతున్నఆలయకమిటీసభ్యులు,ఆయనప్రత్యేకంగా అభినందిం చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, లోక్ నాథ్ రెడ్డి, త్రిలోకనాథ్ రెడ్డి,కుమారు, రంగస్వామి, శివ, సూరి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## రైతులకు యూరియా బస్తాలు పంపిణీ

**తొండూరు మేజర్‌న్యూస్:** మండలంలోని మల్లేల,బూచుపల్లె,మడూరు గ్రామ రైతులకుమంగళవారం యూరియా బస్తాలను పంపిణీ చేయడం జరిగింది. మండల కేంద్రమైన తొండూరు రైతు భరోసా కేంద్రంలో ఏవో రాజు రైతులకు మొత్తం 43 టన్నుల యూరియా బస్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏవో రాజు మాట్లాడుతూ పోలీసుల సహకారంతో రైతులకు యూరియాపంపిణీలో ఎలాంటి ఘర్షణలు లేకుండా సజావుగా యూరియాను పంపిణీచేశామన్నారు.కార్యక్రమంలోవ్యవసాయసిబ్బంది,రైతులు పాల్గొన్నారు.



## ముద్రగడకు బలిజల గురించి మాట్లాడే అర్హత లేదు

**- జగన్ చేతిలో పావు లా మారిన ముద్రగడ - కల్తీ నెయ్యి ప్రజల దృష్టిని మరల్చేందుకు కుల ప్రస్తావన - టీడీపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్**



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** పేరు చివరన రెడ్డిని చేర్చుకొని ముద్రగడ పద్మనాభ రెడ్డిగా కాపుల గురించి మాట్లాడే అర్హత ఏ మాత్రం లేదని టిడిపి రాష్ట్రకార్యనిర్వాహకకార్యదర్శిబాలిశెట్టి హరిప్రసాద్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. హరి టవర్స్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ చేతిలో పావుల మారిన ముద్రగడ తిరుమల లడ్డు ప్రసాదం కల్తీ గురించి ప్రజలను తప్పుదారి పట్టించేందుకే కుల ప్రస్తావన రాగం ఇస్తున్నారని ఆరోపించారు. లడ్డు తయారీలో కల్తీ జరిగిందని సిబిఐ సీట్ ధ్రువీకరించి చార్జిషీట్ సుప్రీంకోర్టు కు కూడా దాఖలు చేసిందని దీంతో దిక్కుతో చిన్న జగన్ అండ్ కో ప్రజల దృష్టిని మరల్చేందుకు వివిధ రూపాలలో కుట్రలకు పాల్పడుతున్నారని చెప్పారు.ఇందులోభాగంగానేముద్రగడ ను తెరపైకి తెచ్చి నాటకాలు ఆడుతున్నారని, ముద్రగడ లాంటి వ్యక్తులు కాపుల గురించి మాట్లాడడం వాడి అవివేకానికి నిదర్శనం అన్నది తెలిసిన కాపులు, బలిజలు తగిన రీతిలో బుద్ధి చెప్పక తప్పదని ఆయన హెచ్చరించారు. బలిజ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు మాట్లాడితే కాపులను తాగుబోతులుగా చిత్రీకరించి న అంబటి రాంబాబు ను సమర్థిస్తున్న ముద్రగడ మనస్తత్వం ఎలాంటిదో అందరికీ అర్థమవుతుందన్నారు. చంద్రబాబును రాయలేని భాషలో నోరు పారేసుకున్న అంబటి రాంబాబు పై కార్యకర్తలు తిరగబడితే వెనకేసుకు రావడం ముద్రగడ లాంటి వ్యక్తికే చెల్లిందన్నారు. దమ్ము ధైర్యం ఉంటే, లేఖ రాయాల్సింది జగన్కు గాని చంద్రబాబుకు, లోకేష్ కు కాదని లేక పంపడంపై తప్పు పట్టారు. గంధం మోహన్ బాబు మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో హింసకు ఏమాత్రం తావు లేదని, అటువంటి సాంస్కృతిని ప్రోత్సహించారని, ఒకవేళ జరిగితే అటువంటి వ్యక్తులను విడిచి పెట్టే పరిస్థితి ఉండదని చెప్పారు. కాపు కులాన్ని వైసీపీ టార్గెట్ చేస్తున్నది తప్ప తెలుగుదేశం కాదని, కాపు, బలిజలకు టిడిపి నే అండగా ఉంటున్న సంగతి కాపులందరికీ తెలుసు అన్నారు. లేఖ రాసినందుకు ముద్రగడ కాపు బలిజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని, లేనిపక్షంలో నిలదీస్తామని హెచ్చరించారు. ఈసమావేశంలో నరసింహులు, రమణయ్య, శ్రీనివాసులు, తోట మల్లికార్జున, సుధాకర్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌టీయూ బుల్లెట్ స్టడీ మెటీరియల్ ఉచిత పంపిణీ



**పుల్లంపేట మేజర్స్‌న్యూస్:** స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్‌టీయూ) పుల్లంపేట శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు ఉపయోగ పడే బుల్లెట్ స్టడీ మెటీరియల్‌ను ప్రిన్సిపాల్ లీలా శ్రీహరి చేతులమీదుగాఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌టీయూ మండల అధ్యక్షుడు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి వల్లూరు సిద్దయ్యలు మాట్లాడుతూ, పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో సబ్జెక్టు నిపుణులచే ప్రత్యేకంగా ఈ బుల్లెట్ స్టడీ మెటీరియల్‌ను తయారు చేయించామని తెలిపారు. గత సంవత్సరం కూడా తమ సంఘం విడుదల చేసిన స్టడీ మెటీరియల్ నుంచే 90 శాతం పైగా ప్రశ్నలు వచ్చాయని వారు పేర్కొన్నారు.ఎస్టీయూ సంఘం ఒకవైపు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో రాజీలేని పోరాటాలు చేస్తూనే, మరోవైపు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ వస్తోందని వారు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ముందుండడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచేందుకు ప్రత్యేక చర్యలుతీసుకుంటామనితెలిపారు. ఈ కార్యక్రమంలోఅధ్యాపకులు మునిరత్నం నాయుడు, ఆనంద్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎస్ ఫౌండేషన్ వారి సహకారంతో విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేత

- ఫౌండేషన్ గౌరవ సలహాదారులు మానుగుంట రవిశంకర్ - చేయూతనందించిన ఆర్‌ఎస్ ఫౌండేషన్‌కి కృతజ్ఞతలు



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ పాలెం ప్రాథమిక పాఠశాల అంగన్వాడి కేంద్రంలో చదువుతున్న విద్యార్థులకు ఆర్.ఎస్ ఫౌండేషన్ సహకారంతోమంగళవారం భోజనం ప్లేట్లు, వాటర్ బాటిల్స్, ఇతర విద్యా సామాగ్రిని అందజేసినట్లు ఆర్.ఎస్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు మానుగుంట రవిశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉన్నత పాఠశాల పూసలవాడ ప్రధానోపాధ్యాయులు బి. శేషాద్రి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా శేషాద్రిమాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సహాయం చేస్తున్న ఆర్.ఎస్ ఫౌండేషన్ను అభినందించారు. విద్యార్థులకు ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. దీనికోసం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ వంతు పాత్రను పోషించాలని, విద్యార్థులు పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యాభివృద్ధి సక్రమంగా జరుగుతుందని, తద్వారా వారు జీవితంలో ఉన్నత శిఖరానికి చేరుకోవడానికిమార్గంసుఖమవుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఆడపిల్లను చదివించాలని, ఆడపిల్లల చదివే దేశానికి ప్రగతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు వెంకటసుబ్బయ్య.అంగన్వాడి టీచర్ అనురాధ, ఉపాధ్యాయులు రామచంద్రయ్య, గ్రామ పెద్ద డేనియల్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలపై ఆర్‌ఎస్‌ఎఫ్ పోరాటాలు అభినందనీయం

టిడిపి జిల్లా అధ్యక్షులు భూపేష్



**కడప, ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఆర్‌ఎస్‌ఎఫ్ చేపడుతున్న పోరాటాలు అభినందనీయమని టిడిపి జిల్లాఅధ్యక్షులుభూపేష్ పేర్కొన్నారు. మంగళవారం కడప టిడిపి కార్యాలయంలో ఆర్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా భూపేష్ మాట్లాడుతూ విద్యార్థుల పక్షాన నిలబడి నిరంతరం వారి సమస్యలపై మాట్లాడడం ప్రశంసనీయమన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విద్యార్థుల్లో అవగాహనకల్పిస్తూ చైతన్యవంతులను చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగేందుకు సంస్థలు ప్రోత్సహించాలన్నారు.అలాగే ఆర్‌ఎస్‌ఎఫ్‌డిమాండ్‌చేస్తున్న కడప ఉక్కు పరిశ్రమ, కడపబెంగళూరు రైల్వే లైన్ నిర్మాణం ప్రాంత అభివృద్ధికి కీలకమని, ఈ అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జబీవుల్లా, జిల్లా మీడియా కోఆర్డినేటర్ జనార్దన్, తెలుగు యువత రాష్ట్రనాయకులుజియా,ఆర్‌ఎస్‌ఎఫ్‌జిల్లా అధ్యక్షుడు బాలు, కార్యదర్శి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం



**పుల్లంపేట,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారులు పుల్లంపేట లోని యస్, బి,వి డి, సభా హై స్కూల్ నందు గతంలో కంటి పరీక్షలు నిర్వహించిన విద్యార్థులుకు డిప్యూటీ డీ ఎం, హెచ్ ఓ, డాక్టర్ యస్, శేఖర్ ఆధ్వర్యంలో 650 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. రాష్ట్రంలో 94500 మందికి ఉచితంగా పాఠశాలలు పిల్లలకు అద్దాలు పంపిణీ చేయడం జరిగింది.రైల్వేకోడూరు నియోజకవర్గంలో 650 మంది పిల్లలకు పంపిణీ చేయడం జరుగుతున్నదనీవారుతెలిపారు. ఈకార్యక్ర మాన్ని ఓబులేసు,నేత్ర వైద్యులుఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ యస్.మనోజ్‌చంద్ర, బీరాజా సిహెచ్‌ఓ, హెడ్ మాస్టర్‌టీచర్స్,హెల్త్‌అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ



డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు

**సిద్ధవటం, మేజర్‌న్యూస్;** రైతులకు భూమి హక్కులను మరింత భద్రంగా కల్పించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, ఆర్డీవో జాన్ ఇర్విన్ అన్నారు. మండలంలోని శేఖరాజుపల్లె గ్రామంలో మంగళవారం మీ భూమి-మీహక్కుపై రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, ఆర్డీవో జాన్ ఇర్విన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ అర్హులైన రైతుల భూములు రీ సర్వే చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేపట్టామన్నారు. ప్రతి రైతు ఈ-కేవైసీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాల న్నారు. ఆర్డీవో జాన్ ఇర్విన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల మీ భూమి-మీ హక్కు పేరుతో రైతుల భూములు సర్వే చేయించి రాజ ముద్రతో కూడిన పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ చేపట్టడం జరుగుతుందని ప్రతి రైతు ఈ-కేవైసీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాల న్నారు. రైతుల పట్ల ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకొని భూముల హద్దులు ఏర్పాటు చేసి భూమి హక్కు నిర్ధారించి పుస్తకాలు పంపిణీ చేశామన్నారు. టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ గత పాలనలో మీ భూముల హక్కు పాస్ పుస్తకాలపై జగన్మోహన్ రెడ్డి చిత్రం పెట్టి రైతుల భూముల హక్కులు కోల్పోయే విధంగా రైతులకు అన్యాయం చేశారని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి మీ భూమి మీ హక్కు అంటూ హద్దులను ఏర్పాటు చేసి రైతులకు భరోసా ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పాసు పుస్తకాలు పంపిణీ చేయడంపై రైతుల భూములపై హక్కులుకల్పించామనితెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఆకుల తిరుమల బాబు రాష్ట్ర దూదేకుల సంక్షేమ కార్పొరేషన్ ఫైనాన్స్ డైరెక్టర్ వీరభద్రుడు,టిడిపి మండల అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ జెడ్పిటిసి సభ్యుడు చలమయ్య, నియోజక వర్గ బీసీ సెల్ అధ్యక్షులు చెంచయ్య నాయుడు, ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, బీసీ నాయ కులు, గాలి సుబ్బయ్య యాదవ్, రాంప్రసాద్, శీను, యాదవ సంఘం జిల్లా కార్యదర్శి, కృష్ణ, నియోజవర్గ మహిళా నాయకురాలు , కోటపాటి సుబ్బమ్మ, మండల సర్వేయర్ సోమశేఖర్ విఆర్వోలు, హరికృష్ణ, ప్రభాకర్ రెడ్డి, గౌస్ పీర్, సుబ్బరాయుడు, ఓబులేష్, శీను, హరి, రెవిన్యూ సిబ్బంది, మండల టిడిపి నేతలు పాల్గొన్నారు.



## రీ సర్వే పూర్తయిన రైతులకు కొత్త పట్టా పాసుబుక్కులు పంపిణీ

– తహసీల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండల పరిధిలోని కానగూడూరు గ్రామంలో తహసీల్దార్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. మంగళవారం కాన గూడూరు గ్రామంలో నూతనంగా వచ్చిన పాస్ పుస్తకాలను తహసీల్దార్ సంజీవరెడ్డి రైతులకు పంపిణీ చేశారు. రీసర్వే మొదటి దశ పూర్తయిన గ్రామాల్లో రైతులకు పాత పట్టా పాస్ బుక్కులు తీసుకుని కొత్త పట్టా పాస్ బుక్కులు అందజేసారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సంజీవరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో భూ రికార్డుల్లో ఉన్న తప్పులను సరిదిద్దుతూ, రైతులకు సరైన హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు, ఈ గ్రామసభల ద్వారా రైతుల భూ సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారం చూపించేందుకు అవకాశం కలుగుతుందని చెప్పారు. రైతులకు నూతన పట్టాపాస్ బుక్కులు అందజేయడం ద్వారా భూ రికార్డులు మరింత పారదర్శకంగా మారుతాయని, భవిష్యత్తులో భూలావాదేవీలలో ఇబ్బందులు ఉండవని రైతులకు వివరించారు. రైతుల హక్కులను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ చర్యలు చేపడుతోం దని తెలిపారు. రైతుల సమస్యలు ఉంటే మాకు తెలియజేస్తే వాటినిపరిశీలించి త్వరితగతిన పరి ష్కరిస్తామని తహసీల్దార్‌హామీఇచ్చారు. ఈ కార్యక్ర మంలోభూసర్వేడిప్యూటీతహసిల్దార్ కరీము ల్లా, వీఆర్వో శోభారాణి,వీఆర్ఏలురైతులు పాల్గొన్నారు

## మహానందిపల్లెలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

వ్యవసాయ అధికారి విజయ్ కుమార్



**కలసపాడ మేజర్‌న్యూస్ :** కలసపాడు మం డలంలోని మహానందిపల్లె గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని రైతులతో కలసి పంట సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి విజయ్ కుమార్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ సాగు చేసిన పలు రకాల పంటలకు యూరియా అధిక మోతాదులో వాడటం వలన అనర్థం కలుగుతుందని ఆయన సూచించారు. పంటలకు కావాల్సిన నత్రజని ఎరువులతో పాటు భాస్వరం,పోటాష్ ఎరువులను కూడా వాడుకోవా లన్నారు. పియం కిసాన్ పథకం పొందుతున్న ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు తమ వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు .రైతులు విత్తనాలు.ఎరువులు,క్రిమిసంహారక మందులు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా నగదు బిల్లు తీసుకోవాలన్నారు. రబీలో సాగు చేసిన అన్ని పంటలను తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవా లన్నారు. అనంతరం గ్రామంలో సాగు చేసిన పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు అందించారు. పంటలో కలుపు మొక్కలు లేకుండాఅంతరకృషిచేసుకోవాలన్నారు. పై పాటుగా భాస్వరం ఎరువులను వాడరాదన్నారు. రైతులు ఎప్పటికప్పుడు ఆధునిక పద్ధతులను అనుసరించి పంటలను సాగు చేసుకుంటే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చు అని ఆయన అన్నారు. అలాగే ఎరువులతో పాటు సూక్ష్మపోషకాలను కూడాబాగావాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో. పక్కృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## దువ్వూరుకు రింగ్ రోడ్డును ఏర్పాటు చేయాలి

– రాష్ట్ర బిజెపి మాజీ కార్యవర్గ సభ్యులు హరికృష్ణ



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరు కు చుట్టూ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలని దువ్వూరు తహసిల్దార్ సంజీవరెడ్డి కి మండలబిజెపినాయకులఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ వినతి పత్రం అందించిన తర్వాత రాష్ట్ర బిజెపి మాజీ కార్యవర్గ సభ్యులు హరికృష్ణ, మండల బిజెపి అధ్యక్షులు పల్లె సుబ్బారెడ్డి మాట్లాడుతూమండల కేంద్రమైన దువ్వూరు మీదుగా ప్రొద్దుటూరు రోడ్డులో రోజుకు వేలాది వాహనాలు, ఆ రోడ్డులో భారీ మరియు అతి భారీ వాహనాలు ప్రయాణిస్తున్నాయి. దువ్వూరులో ట్రాఫిక్ ఇబ్బందిగా మారినది. ప్రజల సౌకర్యార్థం ప్రొద్దుటూరు రోడ్డు హైవే పై గల ఆంజనేయ స్వామి గుడి వరకు బైపాస్ రోడ్డు నిర్మాణం చేయుటకుకృషి చెయ్యవలసినదిగా కోరుచున్నాము. ఇదితక్కువఖర్చుతో ఏర్పాటు చేయుటకు వీలున్నది. అలాగే ప్రొద్దుటూరు రోడ్డు నుండివాసుదేవపురం మీదుగా గుడిపాడు కరెంటు ఆఫీస్ వరకు పోతున్న సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చుటకు కృషి చెయ్యవలసినదిగా కోరుచున్నాము. ఈ రెండు రోడ్లు అభివృద్ధి చెయ్యడం వలన మండల కేంద్ర మైన దువ్వూరుకు రింగు రోడ్డు ఏర్పడుతుంది. ఇది దువ్వూరు మండల ప్రజలకు మండల అభివృద్ధికి ఉపయోగ పడుతుందని ఆశిస్తున్నామన్నారు. ఈ విషయంజిల్లాఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తాహసిల్దార్‌కువారుతెలియజేసారు. ఈ కార్యక్ర మంలో మండల బిజెపి అధ్యక్షుడు పల్లె సుబ్బారెడ్డి మాజీఅధ్యక్షులుఅమ్మిరెడ్డిరాజగోపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రంగనాథ్, బిజెపి నాయకులు ఎస్ ఎస్ బ్రహ్మచారి, బాల రంగడు,బాలనాగిరెడ్డి, చెన్నకేశవరెడ్డి, రవీంద్ర , నరేంద్ర పాల్గొన్నారు.

## బాల కథా సాహిత్యం...ఓ పరిశీలన...

గంధం అశోక్ కుమార్‌కు డాక్టరేట్



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయం తెలుగు విభాగం స్కాలర్ గంధం అశోక్ కుమార్ కు విశ్వవిద్యాలయం డాక్టరేట్ ను ప్రకటించింది. పరిశోధకుడు గంధం అశోక్ కుమార్ తెలుగు శాఖ ఆచార్యులు జి. పార్వతి పర్యవేక్షణలో డి.కె.చదువుల బాబు బాల కథా సాహిత్యం – ఒక పరి శీలనఅనేఅంశంపైపరిశోధన చేసి సిద్ధాం తగ్రంథాన్నివిశ్వవిద్యాలయానికి సమర్పిం చారు. విశ్వవిద్యాలయఉపకులపతి మార్గదర్శకాలతో నియమితులైన పరీక్షకుల బోర్డు, వైవా వోస్ కమిటీ సిఫారసుల ఆధారంగా గంధం అశోక్ కుమార్ డాక్టరేట్‌కు అర్హతఉన్నట్లుప్రకటించారు. ఈ మేరకు విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య ఎస్.వీ. కృష్ణారావు స్కాలర్ అశోక్ కు పీహెచ్డీ నోటిఫికేషన్ ప్రకటించారు. గంధం అశోక్‌కుమార్ రాసిన పరిశోధన పత్రాలు పలు జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. డాక్టరేట్ అందుకున్న సంద ర్భంగాగంధంఅశోక్‌నుఅధ్యాపకులు,స్కాలర్లు,విద్యార్థులు అభినందించారు.

## ట్రాక్టర్ – ఆటో ఢీ



– ఒకరి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

– పైడికాలువ సమీపంలో రోడ్డు ప్రమాదం

**వల్లూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పైడికాలువ గ్రామ సమీపంలో మంగళవారం జరిగిన ట్రాక్టర్, ఆటో ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి, సమాచారంఅందుకున్నవెంటనేవల్లూరు ఎస్సై శివ నాగిరెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను పరిశీలిం చారు, పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు పైడికాలువ నుంచి కడపకు వెళ్తున్న ఆటో, పొలాల నుంచి పైడికాలువ గ్రామం వైపు వస్తున్న ట్రాక్టర్ ప్రమాదవశాత్తు ఢీ కొట్టుకోవడం జరిగిందన్నారు, ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న రాముడు (40) అక్కడికక్కడే మృతి చెందాడు, మరో వ్యక్తికి తీవ్రగాయాలుకావడంతో చికిత్స నిమిత్తం కడప రిమ్స్ ఆస్పత్రికి తరలించారు, రహదారిపై ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా ట్రాక్టర్, ఆటోలను పక్కకు తొల గించారు, ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు..

## నల్లవీర గంగమ్మని దర్శించుకున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి,నిస్సార్ అహమ్మద్

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా విరా జిల్లుతున్న సిటిఎం నల్లవీర గంగా భవానీ అమ్మవారిని తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారక నాథ్ రెడ్డి,వైసిపి మదనపల్లె సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ దర్శించుకున్నారు. పడమటి మండలాలో మొదటి జాతరగా సిటిఎం గంగమ్మ జాతర ప్రసిద్ధి చెందింది. జాతర సందర్భంగా స్థానిక వైసిపి నాయకుల ఆహ్వా నం మేరకు మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు తీర్థప్రసా దాలు అందజేసినారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ,శాంతులతో,చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. జాతర వేడుకలలో భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక వైసిపి నాయకులు,ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ జింకా వెంకటాచలపతి,సిటీఎం సర్పంచ్ ఆనంద పార్థసారథి,మండల ప్రత్యేక ఆహ్వానితులు వెలుగు చంద్ర పాల్గొన్నారు.



# సమయాన్ని వృథా చేయకుండా చదువుపైనే దృష్టి పెట్టాలి

పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా దృష్టి అంతా చదువుపైనే పెట్టి భవిష్యత్తును బంగారు బాట వేసుకోవాలని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ తలిశెట్టి సుబ్రహ్మణ్యం ప్రభుత్వ బాలుర, తలిశెట్టి శేషమ్మ బాలికల పాఠశాలల్లో 55వ వారోత్సవాన్ని వేరు వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాల్లో స్థల దాతలైన కుటుంబ సభ్యులకు పాఠశాల తరుపున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి మాట్లాడుతూ ప్రతి నిమిషం చాలా విలువైనదని కాబట్టి విలువైన సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంత ఉన్నత స్థాయిలో ఉన్నప్పుటికి తల్లిదండ్రుల తర్వాత గురువులకు కూడ గౌరవించడం అనేది మరవరాదని చెప్పారు. పండుగ వాతావరణంలో ప్రతి ఎడాది స్థల దాతలైన కుటుంబ సభ్యులతో రెండు పాఠశాలలో వార్షికోత్సవం జరుపుకోవడం చాల సంతోషకర మని చెప్పారు. బాలుర, బాలికల పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతో ఉన్నత స్థాయిలో ఆయా రంగాల్లో ఉన్నారని వారిని నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కష్టమైన ఇష్టంగా చదవి ట్రిపుల్ ఐటిలో సీటు సంపాదించాలని కోరారు. ప్రతి విద్యార్థికి లక్ష్యం అనేది ఉండాలని అ లక్ష్యం ఉంటే విజయం మన వైపు ఉంటుందని చెప్పారు. అనంతరం ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు నర్రెడ్డి సంగమేశ్వర రెడ్డి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చెరుకూరు శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యార్థికి చదువు చెప్పే గురువులే భయపడుతున్నారని చెప్పారు. అరచేతిలో సెల్ ఫోన్ వచ్చిన తర్వాత పరిస్థితులు మారి పోయినట్లు చెప్పారు. గురువులను గౌరవిస్తే భవిష్యత్తు అంధకారం లేకుండా జీవితం అంతా సంతోషంగా ఉంటారని చెప్పారు. విద్యార్థులు ఎంత ఉన్నత స్థాయిలో ఉన్న గురువులను గౌరవిస్తే భారత భావి పౌరులుగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. అవకాశాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చదువుతో పాటు సంస్కారం ఉండాలని కోరారు. అన్ని రంగాల్లో బాలికల, బాలుర పాఠశాల విద్యార్థులు గుర్తింపు తెచ్చుకొంటున్నారని చెప్పారు. క్రమ శిక్షణ అనేది ప్రతి విద్యార్థికి ముఖ్యం అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఒక స్థాయిలో నిలబడాలని ఆకాంక్షించారు. ప్రతి ఎడాది విద్యార్థులు నగదు బహుమతిలు అందిస్తున్న దాతలను విద్యార్థులు మరిచి పోరాదని చెప్పారు. అనంతరం ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన, క్రీడాల్లో, చదువులో రాణించిన విద్యార్థులను నగదు బహుమతులను దాతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ నరసింహరెడ్డి, పాఠశాల హెచ్ఎంలు శ్రీనువాసులు రెడ్డి, నాగాంజనేయులు, రాజశేఖర్, ధర్మారెడ్డి, స్థల దాత కుటుంబ సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆలయ మాన్యం భూములు కౌలుకు వేలం..



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్** : తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లి లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ మాన్యం భూములను ఏడాదికి కౌలుకు వేలం పాటల ద్వారా రూ 13,314 ఉదయం లభించినట్లు టీటీడీ ఏఈఓ గోపీనాథ్ తెలిపారు. మంగళవారం వెంకటేశ్వర ఆలయంలో జరిగిన టెండర్ రహిత వేలం పాటలలో స్వామివారి మాన్యం 9.49 1/2 ఎకరాల భూమిని వ్యవసాయ సాగు వేలం పాటల నిర్వహించారు. ఈ వేలం పాటల ద్వారా రూ 13 314 ఆదాయం సమకూరింది. ఈ వేలం పాటల కార్యక్రమంలో తాసిల్దార్ లలితాంజలి, టిటిడి సిబ్బంది నగేష్, నాగరాజు, విజిలెన్స్ సిబ్బంది, వేలంపాటదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశా కార్యకర్తకు ఘన సన్మానం



**కలసపాడు మేజర్‌న్యూస్;** కలసపాడు మండలం లోని ప్రభుత్వ ఆసుపత్రి లో ఆశ కార్యకర్తగా విధులునిర్వహిస్తున్న జి.రాజమ్మ విధి నిర్వహణలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ ప్రభుత్వ వైద్యశాల పరిధిలో చురుకైన ఆశా కార్యకర్తగా అధికారుల ఆదేశాలమేరకు పని చేసినందున కలసపాడు టౌన్ పరిధిలో చురుకైన పాత్ర పోషించిన సందర్భంగా మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారులు డాక్టర్ శైలజ డాక్టర్ సాయి తేజ లు ఉత్తమ అవార్డు ను రాజమ్మ ఉత్తమ ఆశ కార్యకర్తగా శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి డాక్టర్ శైలజ మాట్లాడుతూ విధి నిర్వహణలో చురుకైన పాత్రను పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రతి ఒక్కరూ ఆశా కార్యకర్తలు విధుల నిర్వహణలో క్రమ పద్ధతిలో చేయవలసినపని బాధ్యతగా స్వీకరించినప్పుడు వృత్తిపట్ల ఆసక్తినిపెంచుకొని మరెన్నో ప్రశంసలు అందుకునే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అప్పుడే మనముప్రశంసలుఅందుకునే వారుగా ఉండాలని, వీధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ప్రతి ఒక్కరు పని విధానం అమలులో క్రమ పద్ధతిలో చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని వైద్యాధి కారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి పరిధిలో హెల్త్ సిబ్బంది మండల పరిధిలో ఆశ వర్కర్లు పాల్గొన్నారు

# పుష్పగిరిలో అరుదైన స్థానక విశ్వక్సేనుని శిల్పం

– గాలి గోపురంపై నిలుచున్న విశ్వక్సేనుడు – అరుదైన శిల్పకళ



**వల్లూరు మేజర్‌న్యూస్ :** దక్షిణ కాశీగా, పంచనదీ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన వల్లూరు మండల పరిధిలోని పుష్పగిరి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలోని గాలి గోపురంపై ఉన్న స్థానక విశ్వక్సేనుని కుడ్య శిల్పం అత్యంత అరుదైనదని చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ తెలిపారు, మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు, సాధారణంగా విశ్వక్సేనుడు ఆసీన భంగిమలో దర్శనమిస్తారని, అయితే పుష్పగిరిలో ఆయన నిలుచున్న భంగిమలో ఉండడం విశేషమన్నారు, వైష్ణవ సంప్రదాయం ప్రకారం విష్ణు పరివార దేవతలు లేదా సేనాధిపతులను స్థానక భంగిమలో చెక్కడంరక్షణకు,అప్రమత్తతకుప్రతీకగా భావిస్తారని వివరించారు,ఈశిల్పంలో విశ్వక్సేనుడు యుద్ధానికి సిద్ధంగా, దేవాలయ రక్షకుడిగా ఉన్న భావనను కలిగిస్తున్నారని చెప్పారు, సాధారణంగా నాలుగు చేతులు కలిగిన విశ్వక్సేనుడు శంఖం, చక్రం, గదలను ఆయుధాలుగా ధరిస్తారని తెలిపారు, ముఖ్యంగా గద దండనకు, శత్రుసంహారానికి చిహ్నమని పేర్కొన్నారు, అయితే ఈ శిల్పంలో ఆయన కుడి చేతిలో పొడవాటి ఖడ్గాన్ని పట్టుకుని ఉండడం ప్రత్యేకతగా కనిపిస్తోందన్నారు, ఈ కుడ్య శిల్పంలో విశ్వక్సేనుడు సైన్యాధిపతిగా, ద్వారపాలకుడిగామాత్రమే కాకుండా భగవంతుని కార్యాలను పర్యవేక్షించే నిర్మాల్యధారిగా చిత్రీకరించబడ్డారని తెలిపారు, రెండు చేతులకు కేయూరాలు, మణికట్టులకు వలయాలు స్పష్టంగా చెక్కబడ్డాయని చెప్పారు, నుదుటిపై మూడు నామాలు స్పష్టంగా దర్శనమిస్తాయని, శిరస్సుపై ఎత్తైన కిరీటమకుటం నిలువు అడ్డు వరుసలతో శిల్పికరించబడిందన్నారు, కనుబొమ్మలు, తీక్షణమైన చూపు కలిగిన కళ్లు భక్తులపై ఎల్లప్పుడూ దృష్టి నిలిపినట్లుగా భావన కలిగిస్తున్నాయని చెప్పారు, పొడవాటి ముక్కు, అందమైన పెదాలు, పెద్ద చెవులకు భారీ కంకణాలు శిల్పానికి విశేష శోభను తీసుకొచ్చాయని వివరించారు, మెడ వద్ద గ్రీవేయహారం, ఛాతీపై జంధ్యం (యజ్ఞోపవీతం), నడుము వద్ద ఉదరబంధం ఆయన దైవత్వాన్ని, ఉన్నత స్థానాన్ని సూచిస్తున్నాయని తెలిపారు, నడుము నుంచి పాదాల వరకు పట్టుపుటములు ధరించిన తీరు శిల్పి నైపుణ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు..

# ప్రజా సమస్యల రెవెన్యూ క్లినిక్

తహశీల్దార్ స్పందన



**చిట్వేలి, మేజర్ న్యూస్** : తిరుపతి డివిజన్ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ బి, రామ్మోహన్, ఆధ్వర్యంలో చిట్వేలి మండల తాహసిల్దార్, కార్యాలయంలో బుధవారం,మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు రెవెన్యూ క్లినిక్ నిర్వహిస్తున్నట్లు చిట్వేలి తాహసిల్దార్ స్పందన మంగళవారం వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమాన్ని రైతులు ప్రజలు వినియోగించుకోవాలని ఆమె కోరారు. రెవెన్యూ క్లినిక్ లో భూ సమస్యలు పట్టాదారు పాస్ పుస్తకాలు రికార్డుల సవరణ ఆధార్, సెండింగ్ వారసత్వ దరఖాస్తులు తదితర రెవెన్యూ సంబంధిత అంశాలపై ప్రజల నుండి వినతులు స్వీకరించి తగిన పరిష్కారాలు రైతులకు ప్రజలకు సూచించనున్నారని ఆమెవెల్లడించారు. ఆర్డీవో బి రామ్మోహన్, ప్రజల సమస్యలను నేరుగా విని త్వరతగతిన పరిష్కరించడమే రెవెన్యూ క్లినిక్ ముఖ్య లక్ష్యం అని తెలియజేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని సదునియోగం చేసుకోవాలని ప్రజలనుఉద్దేశించి ఆమెతెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ,మండలసర్వేలు,మండల రెవెన్యూఇన్స్పెక్టర్,వీఆర్వోలు,గ్రామ సర్వేలు, కార్యాలయ సిబ్బంది అందరూ కార్యక్రమంలో పాల్గొంటారని ఆమె తెలియజేశారు.

# పార్టీ విధానాలపై శిక్షణా కార్యక్రమాలు



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : విజయవాడలోని టీడీపీ కేంద్ర ప్రధాన కార్యాలయంలో మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు శిక్షణా కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిట్వేల్, పెనగలూరు, ఓబులవారి పల్లి, పుల్లంపేట, కోడూరు మండలాల నాయకులు పాల్గొని ,పార్టీ విధి విధానాలను వివరించడానికి మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఖాదీ బోర్డు చైర్మన్ కె.కె.చౌదరి, మాజీ ఎమ్మెల్సీలు షరీఫ్, అశోక్ బాబు హాజరై దిశానిర్దేశంచేశారు. ఈశిక్షణాకార్యక్రమంపార్టీ నాయకులకు పార్టీ సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణపై అవగాహన కల్పించిందని వారు తెలిపారు.

# జిల్లా కలెక్టర్,ఎస్పీని కలిసిన ఆర్టీపీపీ సీఈ వాసుదేవరావు



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్** : జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎస్పీ నచికేతన్ విశ్వనాథ్ ను ఆర్టీపీపీ సీఈ వాసుదేవరావు మంగళవారము మర్యాదపూర్వం కలిశారు. ఈ సందర్భంగా వారు ఆర్టీపీపీ లోని విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్న పనులగురించిచర్చించారు. పూలబొకే,దుశాల్వాలతోఘనంగా సత్కరించి. ఆర్టీపీపీ పరిశ్రమకు చెందిన డైరీ ని వారికి అందజేశారు. ఈ కార్యక్ర మంలో అర్టీపీపీ ఎస్ఇ సోమశేఖర్ రెడ్డి, సి ఈ భాస్కరరావు, మేనేజర్ హనుమన్న, డిఈఈ సిద్దయ్య, విజిలెన్స్ సీఐ నారాయణ యాదవ్ లు పాల్గొన్నారు.



## డిసిఎస్ఆర్ కాలనీలో రోడ్ల పైకి మురుగునీరు చేరి ఇబ్బందికరంగా వుంది



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** డిసిఎస్ఆర్ కాలనీలో రోడ్ల పైకి మురుగు నీరు చేరి ఇబ్బందికరంగా వుందని డిసిఎస్ఆర్ కాలనీ వాసులు ఖలందర్ బాష, రాఘవ రెడ్డి తెలిపారు. మంగళవారం వారు ఈ విషయమై స్థానిక ప్రెస్ క్లబ్‌లో మాట్లాడుతూ మండలంలోని క్రొత్తపల్లె గ్రామ పంచాయితీలోని 10వ వార్డు, డి.సి.యస్.ఆర్. కాలనీలో డి.సి.యస్.ఆర్. కాలనీ డిపో వెనుక భాగంలో పంచాయితీలో మురికి కాలువ మీద కొంత మంది వ్యక్తులు అక్రమ కట్టడాలు నిర్మించి కొంత భాగం సి.సి. రోడ్డు మీద కూడా కట్టడంజరిగిందని,తద్వారాప్రజలకు,వాహనచోదకులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. వర్షకాల సమయంలో కాలువల మీద అక్రమ కట్టడాలు చెపట్టడం వలన కాలువలోని మురికి నీరు బయటికి వచ్చి ఆ ప్రాంతం అంత అపరిశుభ్రంగా మారి, ప్రజలు అస్వస్థతకు గరై ఆనారోగ్య పాలవుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని కలెక్టరు, ఆర్డీవో, పంచాయితీ అధికారులకు అనేక సార్లు విన్నవించుకొన్నామని, చివరకు సీఎం పేషీకి విన్నవించినా ప్రయోజనం లేదన్నారు. కానీ ఇంతవరకు ఏలాంటిచర్యలు తీసుకోవడం లేదనితెలిపారు.కావున స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి చొరవ తీసుకుని సమస్య పరిష్కరించాలని కోరారు.

## బ్రహ్మంగారి భక్తుల మహాపాదయాత్ర

– వరుసగా 8వ సారి – బయలుదేరిన భక్తులు



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** స్థానిక సుందరయ్య నగర్‌లోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం సేవా సమితి సభ్యులు మంగళవారం బ్రహ్మంగారిమఠంకు పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ తాము వరుసగా 8వ ఏడాది మఠానికి వెళ్తున్నట్లు తెలిపారు. ఇక్కడి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం సేవా సమితి పూజారి ఆనందమయి దాత దీవెనలతో కాలినడకన వెళ్లి స్వామివారిని దర్శించుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## బంధువులు లేని మృతదేహానికి దైవ సేవగా అంత్యక్రియలు చేసిన మేఐహెల్ప్‌యూ ఫౌండేషన్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్‌లో లక్ష్మీదేవి అనే మహిళ హెచ్ఐవి చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్‌ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి మంగళవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుస్సేన్, సుబహాన్, వైస్ ప్రసిడెంట్ మునీంద్ర, ఈశ్వర్ రెడ్డికృప ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు, సురేష్‌తదితరులు పాల్గొన్నారు.

## పిటియం మండలంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ఎన్నిక



**పెద్ద తిప్ప సముద్రం మేజర్ న్యూస్ :** పెద్దతిప్ప సముద్రం మండలంలో మంగళవారం వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఆదేశాలతో పిటీఎం మండలంలోని టీ. సదుం ఓసి గ్రామ కమిటీ అధ్యక్షులు మధుకర్ రెడ్డి. ఎస్సీ గ్రామ కమిటీ అధ్యక్షులు బి.రామచంద్ర. బి వెంకటరమణ రైతు భాగం అధ్యక్షుడు. సి.నవీన్ బీసీ విభాగం అధ్యక్షుడు. చిన్న మునెప్ప గారి ఉదయ్ కిరణ్ సోషల్ మీడియా అధ్యక్షుడు. భాస్కర్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు. బాబాజం ముస్లిం మైనార్టీ విభాగం అధ్యక్షుడు.జి. శేషాద్రి ఐటీ విభాగం అధ్యక్షుడు. జి అరుణ మహిళా విభాగం అధ్యక్షురాలు. నవాబు కోట గ్రామ కమిటీ అధ్యక్షునిగా వి సురేష్. బిసి గ్రామ కమిటీ అధ్యక్షునిగా రమేష్ . ఎస్సీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎన్ రవి. రైతు విభాగం అధ్యక్షుడు బి నగేష్. యువజన అధ్యక్షులు జి సుబ్బారెడ్డి. విద్యార్థి విభాగం అధ్యక్షులు ఎన్ అనిల్. సోషల్ మీడియా అధ్యక్షుడు ఆర్ అశోక్. ఐటీ విభాగం అధ్యక్షుడు జి విక్రాంత్ రెడ్డి. తుమ్మరకుంట గ్రామ కమిటీ అధ్యక్షుడు వై శ్రీనివాసులు. బీసీ విభాగం అధ్యక్షులుటీ. శ్రీనివాసులు. ఎస్సీ విభాగం అధ్యక్షులు సి మంజునాథ్. రైతు విభాగం అధ్యక్షులు వెంకటరెడ్డి సోషల్ మీడియా విభాగం ఎస్ సతీష్. విద్యార్థి విభాగం అధ్యక్షురాలు ఇ.శారద. మహిళా విభాగం అధ్యక్షురాలు ఎన్ నందిని. ఐటీ విభాగం అధ్యక్షులు కే.భయ్యా రెడ్డి. పోతు పేట గ్రామ కమిటీ అధ్యక్షునిగాకే. వెంకటరెడ్డి. ఎస్సీ విభాగం అధ్యక్షుడు టీ. రాజన్న. బీసీ విభాగం అధ్యక్షుడు జి. నాగరాజు . మహిళా విభాగం అధ్యక్షురాలు .జి. శ్రీనాథ్ రైతు విభాగం అధ్యక్షుడు. యువజన విభాగం అధ్యక్షుడు సి.మనోహర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి మహమ్మద్.జెడ్పిటిసి ఉంగరాల శివన్న. మండల కన్వీనర్ కొట్టి మల్లికార్జున పిటిఎం మండల పరిశీలకులు కోటిరెడ్డి మాధవరెడ్డి. సర్పంచులు బూచ్చి గారి సుబ్బిరెడ్డి. అనసూయ మంజునాథ్ రెడ్డి. శ్రీరామ్ రెడ్డి.టి సదుం పిఎస్ మధుకర్ రెడ్డి. బూత్ కమిటీ అధ్యక్షుడు మంజునాథ రెడ్డి. యువ నాయకులు టంగుటూరి చరణ్. ఫుజల్. ఎర్రకోట గిరి. కెవి రమణ. బొమ్మె వెంకటరమణ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## 12న ఆశాల దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

ఆశాలకు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ పిలుపు



**వేముల మేజర్ న్యూస్:** ఈనెల 12వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ పిలుపునిచ్చారు మంగళవారం స్థానిక వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పీహెచ్సీ పరిధి ఆశ వర్కర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోర్టు రద్దు చేయాలని,స్కీం వర్కర్లైన ఆశా,అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆశా కార్యకర్తలకు ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యాల కల్పించాలని, కరోనా కాలములో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక అలవెన్స్ మొత్తము తక్షణం ఇవ్వాలని, జాతీయ సెలవులు, పండగ సెలవులు, సాధారణ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మె లో భాగంగా కడపలో ఆశా కార్యకర్తల మానవహారం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి జిల్లాలో ఉన్న ఆశా కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని ఆశా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు ,ఆశ వర్కర్స్ యూనియన్ పిహెచ్సి కార్యదర్శి నాగలక్ష్మి, ఆశా వర్కర్లు లక్ష్మీదేవి, శాంతి, భారతి ,సుశీల, శశికళ, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకులంలో మిగులు సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** 2026- 27 విద్యా సంవత్సరానికిగాను తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట నందుగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో 5వ తరగతి,ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 6,7,8 తరగతులలో ఖాళీ సీట్లకు అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తుల ఆహ్వాని స్తున్నట్లు ప్రిన్సిపాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5వతరగతిచేరుటక 2025 – 2026 ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 4వ తరగతి చదివి ఉండవలెనని ఎస్సి అండ్ ఎస్టీ అభ్యర్థులు 01-09-2013 నుండి 31-08-2017 తేదిల మధ్య జన్మించి ఉండవలెనని బీసీఅండ్ బీసీ – సి,ఓసీ అభ్యర్థులు 01-09-2015 నుండి 31-08-2017 తేదీల మధ్య జన్మించి ఉండవలెనన్నారు. ఇంటర్మీడియట్ చేరుటకు 2025 –2026సంవత్సరంలో10వతరగతిచదివిమొదటిసారి ఉత్తీర్ణుడై ఉండవలెనని, అభ్యర్థి యొక్క తల్లి లేక తండ్రి వార్షిక ఆదాయము లక్ష రూపాయలు మించరాదన్నారు.6,7,8వతరగతులలో చేరుటకు 2025 – 2026ప్రభుత్వ గుర్తింపు పొందినపాఠశాలలోచదివిఉండవలెనన్నారు.సీట్లు రిజర్వేషన్‌వారీగా భర్తీ చేయబడునన్నారు.దరఖాస్తుచేయడానికికావలసినపత్రాలుఆన్లైన్ ద్వారా రూ.100/- చెల్లించిన రసీదు,అభ్యర్థి యొక్క ఆధార్ కార్డు,అభ్యర్థి యొక్క పాస్ పోర్ట్ సైజ్ ఫోటో,తల్లిదండ్రులఆదాయధృవీకరణపత్రం,కులధృవీకరణ పత్రంతప్పనిసరి అన్నారు.ఈఅవకాశాన్నిమండలవిద్యార్థులుసద్వినియోగంచేసుకోవాలని ఆయన కోరారు.మరిన్ని వివరాలకు9704550108,9440825257 అనే మొబైల్ నెంబర్లనుగురుకులంపాఠశాలకార్యాలయాన్నిపనివేళల్లో సంప్రదించాలన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అంబటి రాంబాబుకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

వైస్సార్సీపీ పులివెందుల నియోజకవర్గం దివ్యాంగుల అధ్యక్షులు చాగలేటి భాస్కర్ డిమాండ్



**పులివెందుల మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి అంబటి రాంబాబు పై మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పై మాజీ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉన్నాయని. దీనిపై బహిరంగ క్షమాపణ చెప్పాలని వైఎస్ఆర్సిపి పులివెందుల నియోజకవర్గ దివ్యాంగులఅధ్యక్షులుచాగలేటి భాస్కర్ డిమాండ్ చేశారు. కొన్ని పదాలు చెప్పడానికి కూడా వీలు కానీ పదాలను కోటేశ్వరరావు చేసిన వ్యాఖ్యలను చాలా దారుణంగా ఉన్నాయి అన్నారు. ఆయన వెంటనే వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అంబటి రాంబాబుకు బహిరంగ క్షమాపణ చెప్పాలని చాగలేటి భాస్కర్ డిమాండ్ చేశారు. నిజంగా దివ్యాంగుల పట్ల కోటేశ్వరరావుకు ప్రేమ ఉంటే ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నా నేటికీ దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులు ఎందుకు భర్తీ కావడం లేదని ప్రశ్నించారు. దివ్యాంగులకు సబ్సిడీ రుణాలు ఎందుకు మంజూర కావడం లేదనిఅన్నారు. త్రీ వీలర్ స్కూటీలు ఎందుకు మంజూరు చేయలేదని అన్నారు. సీపీసీ వెంటనే తెరిపించి దివ్యంగులకు ఉపకరణా వెంటనే అందించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. దివ్యాంగులను నిందిస్తే సెక్షన్ 92 ఎక్కడ ఏ పోలీస్ స్టేషన్లో కూడా కేసు నమోదు చేయలేదన్నారు. ఇలాంటి ఎన్నో సమస్యలు దివ్యాం గులకు ఉన్నాయని గుర్తు చేశారు. వాటినిఎ పరిష్కరించే విధంగా ప్రభుత్వంతో పోరాడాలని సూచించారు. ఆయన చెప్పుకునే విధంగా దివ్యాంగులకు పెంచిన పింఛన్ కూటమి ప్రభుత్వం ది కాదన్నారు. కేవలం మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే అన్నారు. కోటేశ్వరరావు వెంటనే క్షమాపణ చెప్పి దివ్యాంగుల సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని అన్నారు. కోటేశ్వరరావు ఇలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై ఇష్టాను రీతిలో మాట్లాడితే తామే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో దివ్యాంగుల హక్కుల సాధన దిశగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కూటమి ప్రభుత్వంపై రాజీలేని పోరాటం సాగిస్తుందని తెలిపారు.

# గ్రామ సమాఖ్యల నాయకత్వాన్ని పెంపొందించడమే లక్ష్యం




ఏపీఎం వేణు గోపాల్ రెడ్డి

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** గ్రామ సంఘాల నాయకత్వ సామర్థ్యాలను పెంపొందించడంతో పాటు, సమాఖ్యల భవిష్యత్ అభివృద్ధికి స్పష్టమైన దిశను నిర్ధారించడమే లక్ష్యంగా ముందుకు వెళ్ళాలని ఏపీఎం వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం దువ్వూరు మండల సమాఖ్య కార్యాలయం నందు గ్రామ సంఘాల లీడర్లకు మొదటి రోజు విజన్ బిల్డింగ్-3 గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణలో గ్రామ సంఘాల విజన్, లక్ష్యాల రూపకల్పన, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన పాలన, సమన్వయంతో పని చేయడం, సమస్యల పరిష్కారం వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. నాలుగు రోజుల పాటు నిర్వహించబోయే ఈ శిక్షణలో పాల్గొన్న గ్రామ సంఘాల లీడర్లు చురుకుగా పాల్గొని, వివిధ గ్రూప్ యాక్టివిటీల ద్వారా ఆరోగ్యం, విద్య ,నైపుణ్యాల పెంపుదల ,ఆస్తుల కల్పన, సామాజిక భద్రత, అలవాట్లలో మార్పు, ప్రకృతి వ్యవసాయం వంటి విషయాలపై అవగాహన పెంచుకొని తమ నాయకత్వ నైపుణ్యాలనుమరింతమెరుగుపరుచుకుంటారన్నారు. ఈ శిక్షణ గ్రామ స్థాయిలో సంఘాల బలోపేతానికి, మహిళా సాధికారతకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ సంఘాలలీడర్లు తమ పాత్రను మరింత సమర్ధవంతంగా నిర్వర్తించి,స్వయం సహాయక సంఘాలు, సమాఖ్యఅభివృద్ధికిదీర్ఘకాలికదృష్టితో పనిచేయగలుగుతారని తద్వారా ఆదర్శ గ్రామాలుగా ఏర్పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘాల అధ్యక్షులు,మండల సమాఖ్యలీడర్లు,వివోఏలు,కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, సమాఖ్య అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు.

# 30 శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలి

– ఎన్.టి.ఏ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు డిమాండ్

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** 30 శాతం మధ్యంతర భృతిని ప్రభుత్వం వెంటనే ప్రకటించి అమలు చేయాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం మదనపల్లె పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నల్లమల రామాంజుల అధ్యక్షతన జరిగిన విద్యాసదస్సుకు ముఖ్యఅతిథిగా కొండూరు శ్రీనివాసరాజు విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల విద్యపై బడ్జెట్లో అధిక శాతం నిధులు ఖర్చు చేస్తూ వినూత్న కార్యక్రమాల ద్వారా పాఠశాలల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి కృషి చేస్తోందని,ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చడానికి ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని,కావున ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమంపై కూడా దృష్టి నిలపవలసిన అవసరం ఉందని,గత పి.ఆర్.సి గడువు ముగిసి ఇప్పటికే రెండు సంవత్సరాల ఆరు నెలల కాలం పూర్తి అయ్యినందున,జూలై 2023 నుంచి ఉద్యోగ ఉపాధ్యాయులకు నూతన పిఆర్సి అమలు చేయవలసి ఉన్నందున,ఉద్యోగులు ప్రభుత్వంపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా,సంక్రాంతి కానుకగా వెంటనే పి.ఆర్.సి కమిషన్ నియమించి మధ్యంతర భృతిని ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఎన్నికల హామీతో పాటు ఇటీవల ఉద్యోగ సంఘాలకు ముఖ్యమంత్రి పి.ఆర్.సి మరియు మధ్యంతర భృతిపై స్పష్టమైన హామీ ఇచ్చినందున,హామీ నెరవేర్చే దిశగా ప్రభుత్వం కృషి చేయాలనిప్రభుత్వాన్ని కోరారు.ప్రస్తుతం సంక్రాంతి కానుకగా ప్రభుత్వం సీపీఎస్ ఉద్యోగులకు విడుదల చేసిన 2018,2019వ సంవత్సర కరువు బత్యం బకాయిలు చాలామంది ఉద్యోగులకు తమ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలలోను, సీపీఎస్ ఉద్యోగులకు నగదు రూపంలో జమ కాలేదని,అలాంటి వారికి తిరిగి బిల్లు పెట్టుకునే విధంగా ప్రభుత్వం అవకాశంకల్పించాలన్నారు.ఈవిద్యా సంవత్సరంలోమిగిలిన నాలుగు ఐచ్చిక సెలవులు వ్యక్తిగతంగా



కాకుండా గతంలో లాగా పాఠశాల మొత్తానికి ఇచ్చే విధంగా అధికారులు పునరాలోచించాలని, సి.ఆర్.ఎం.టిలు వారి సమస్యలపై ఉద్యమ కార్యాచరణ దిశగా వెళుతున్నందున ప్రభుత్వం వెంటనే వారి ప్రధాన డిమాండ్ లైన మినిమం టైం స్కేల్ అమలు చేసి మిగిలిన వారి న్యాయబద్ధమైన కోర్కెలను పరిష్కరించాలని,సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ అర్హతను రద్దు చేయాలని, బదిలీల చట్టం అనుసరించి పదోన్నతులకు ,బదిలీలకుషెడ్యూల్ విడుదల చేయాలని,పంచాయితీరాజ్ శాఖలాగా విద్యా శాఖలో కూడా ప్రత్యేక క్యాడర్లను సృష్టించడం లేదా ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారానైనా కామన్ సర్వీస్ రూల్స్ ద్వారా విద్యాశాఖలో ఉన్న అన్ని క్యాడర్లకు పదోన్నతులు ఈ విద్యా సంవత్సరంలో జరిగేలా కృషి చేయాలని అభ్యర్థించారు.

# సీనియర్ సిటిజన్లను నిరాశపరిచిన కేంద్ర బడ్జెట్ - 2026

– రైల్వే రాయితీని పునరుద్ధరించకపోవడంపై తీవ్రఅసంతృప్తి – అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ వెల్లడి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** కేంద్రం ప్రవేశపెట్టిన 2026 బడ్జెట్ సీనియర్ సిటిజన్లను తీవ్ర నిరాశపరిచిందని సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్. ముని గోపాలకృష్ణ పేర్కొన్నారు.మంగళవారం ఆయన స్వగృహంలో మాట్లాడుతూ కోవిడ్ సమయంలో కేంద్ర ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపివేసిన సీనియర్ సిటిజన్లకు రైల్వే రాయితీని తిరిగి పునరుద్ధరించే ప్రస్తావన చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో సీనియర్ సిటిజన్లకు రాయితీని పెన్షన్ మంజూరు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.ఆల్ ఇండియా సీనియర్ సిటిజన్స్ కాన్ఫడరేషన్‌జాతీయసమావేశాల్లోను, ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశాల్లోనూ రైల్వే రాయితీపై అనేక పర్యాయాలు చర్చించి తీర్మానాలు చేసి ఆ ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం,రైల్వేశాఖ మంత్రి మరియు ప్రధాని నరేంద్ర మోడీకి పంపడం జరిగిందని గుర్తు చేశారు.ఆల్ ఇండియా అధ్యక్షులు మహారాజ కృష్ణ



రైనా,ఆల్ ఇండియా సెక్రటరీ జనరల్ శ్రీహరి సిదాయ్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి,సెక్రటరీ జనరల్ రామచంద్రరావు,ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.ముని గోపాలకృష్ణ తదితరులు రైల్వే రాయితి అంశంపై పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినట్లు గుర్తుచేశారు.ఈ అంశంపై ఏపీ రాష్ట్ర పార్లమెంటు సభ్యులు బడ్జెట్ సమావేశాల్లో లేవనెత్తి సీనియర్ సిటిజన్లకు ప్రభుత్వం తాత్కాలికంగా రద్దు చేసిన రైల్వే రాయితీని పునరుద్ధరింపచేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అంతే కాకుండా బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం కూడా జాతీయ అధ్యక్షులు ప్రధాని మోడీకి మరో పర్యాయం రైల్వే రాయితీ అంశంపై తమ విజ్ఞప్తిని పంపడం జరిగిందన్నారు.సీనియర్ సిటిజన్స్అవసరాలమేరకుఆదాయపన్ను రాయితీలు లేకపోవడం,గత ఏడాదిలాగే కొనసాగించడం ఆశాభంగం అన్నారు. వయోవృద్ధులకు ఆరోగ్య సంరక్షణ ఖర్చులు పెరుగుతున్న బడ్జెట్ ఎటువంటి ఉపశమనం ఇవ్వలేదని,భారతదేశ జనాభాలో 10 శాతం కంటే ఎక్కువ మంది సీనియర్ సిటిజన్లు, నిర్లక్ష్యంచేయబడ్డామనేభావనఅందరిలోన వ్యక్తమవు తోం దన్నారు.రైల్వే రాయితీతో వృద్ధులకు ఏటా లక్షలాదిరూపాయలుఆదాచేయగలవని వృద్ధాప్యంలో ఇదివారి గౌరవాన్ని పెంచుతాయన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం భవిష్యత్తులోనైనా రైల్వే రాయితీని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

# ప్రజా దర్బార్‌లో వచ్చిన అర్జీలను తహాశీల్దార్‌కు అందజేత



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలంలో ఇటీవల బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాదర్బార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను రితేష్ రెడ్డి పి.ఏ బిజీ వేముల రాజశేఖర్ రెడ్డి మరియు రంగసముద్రం పంచాయతీ ఎంపిటిసి కల్వకూరి రమణ లు మంగళవారం ఆయన లేఖతో పోరుమామిళ్ల మండల తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి అందజేశారు. ఇచ్చిన అర్జీలు మరియు ఫిర్యాదులపై సమగ్ర విచారణ చేసి అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఆయన తెలిపారు.

# నేడు నూతన పంచాయతీ భవన నిర్మాణాలకు మంత్రి చే భూమి పూజ

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** సంబేపల్లి మండలంలో కొత్తగా మంజూరైన మూడు నూతన పంచాయతీ భవన నిర్మాణాలకు రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చే నేడు( బుధవారం) భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీ జెడ్పిటిసి మల్లు నర్సారెడ్డి తెలిపారు.ఒక్కో పంచాయతీ భవన నిర్మాణానికి 32 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టారు. ఉదయం 10:30 గంటలకు పిఎన్‌కాలనీ గ్రామంలోని పంచాయతీ భవనానికి, 11:30 గంటలకు శెట్టిపల్లి గ్రామం అడవి కమ్మపల్లి పంచాయతీ భవనానికి భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు శెట్టిపల్లి గ్రామం ఎగువ హరిజనవాడ నందు 15 లక్షల రూపాయల తో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభిస్తారు అన్నారు. అనంతరం 01:00 గంటకు సదిపిరి వాండ్లపల్లి పంచాయితీ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తారన్నారు.ఈ కార్యక్రమానికి అధికారులు ప్రజాప్రతినిధులు టిడిపి నాయకులు కార్యకర్తలు హాజరవ్వాలని తెలిపారు.

# నేటి మాజీ సైనికుడు రవీంద్రనాథ్ ఠాగూర్ అంత్యక్రియల్లో మాజీ సైనికులు పాల్గొనాలి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** నేడు జరిగే మాజీ సైనికుడు రవీంద్రనాథ్ ఠాగూర్ అంత్యక్రియల్లో సైనికులు, మాజీ సైనికులు, వీర నారీ మణులు పాల్గొనాలని ప్రొద్దుటూరు డివిజన్ మాజీ సైనికులు, వీర మహిళల అసోసియేషన్ అధ్యక్షుడు నేట్ల బాలవీరారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. నిన్నటి వరకు మన మధ్య ఉన్న ఆయన గుండె సంబంధిత అనారోగ్య కారణాలతో సోమవారం రాత్రి జమ్మలమడుగు లో మరణించారని, ఆయన పార్థివ దేహానికి బుధవారం కన్నెలూరు గ్రామం జమ్మలమడుగు దగ్గర ఆయన స్వగృహంలో నుండి అంత్యక్రియలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. కావున అందుబాటులో ఉన్న మాజీ సైనికులు పాల్గొని నివాళులు అర్పించాలని సూచించారు.

# నేడు వెటర్నరీ కాలేజీలో డాగ్ షో

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని గోపవరం పంచాయతీ లో వున్న శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ యూనివర్శిటీ ఇండియన్ సొసైటీ ఆఫ్ యానిమల్‌ప్రొడక్షన్‌మేనేజ్‌మెంట్‌కాలేజ్‌ఆఫ్‌వెటర్నరీ సైన్స్, ప్రొద్దుటూరులో ఫిబ్రవరి 4వ తేదీ బుధవారం వర్క్‌షాప్ కమ్ డాగ్ షో నిర్వహిస్తున్నామని నిర్వాహకులు కళాశాల ప్రిన్సిపాల్, అసోసియేట్ డీన్ శ్రీనివాస ప్రసాద్, ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ డాక్టర్ డి.ఇందిర ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి & ప్రిసైడింగ్ అధికారి శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ, తిరుపతి వెటర్నరీ సైన్స్ ఫ్యాకల్టీ, డీన్ డాక్టర్ సురేష్ కుమార్, గౌరవ అతిథిగా వాసుదేవ్ చంద్రకర్ కామధేను విశ్వవిద్యాలయ, ఛత్తీస్‌గఢ్, వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్ డాక్టర్ ఎల్.గీత ప్రియ, విశిష్ట అతిథిగా ప్రిన్సిపల్ సైంటిస్ట్ & హెడ్ బఫెలో రీసెర్చ్ స్టేషన్, వి.ఆర్. గూడెం, డా.కె.ఆనందరావు ప్రఖ్యాత న్యాయనిర్ణేతలు గన్నవరం ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ ప్రొఫెసర్ హెడ్ లైవ్‌స్టాక్ ఫామ్ కాంప్లెక్స్ డాక్టర్ సి వెంకట శేషయ్య, కడప ఐఎస్డిపి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.రవణ రెడ్డి వ్యవహరిస్తారని తెలిపారు.

## విద్యార్థినిపై అఘాయిత్యానికి పాల్పడిన ఉపాధ్యాయుడు సుబ్బారెడ్డి నీ విధుల నుండి తొలగించాలి

### సిపిఐ డిమాండ్



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్** : విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించవలసిన ఉపాధ్యాయుడు మద్యం సేవించి విద్యార్థిని పై అఘాయిత్యానికి పాల్పడిన ఉపాధ్యాయుని శాశ్వతంగా విధుల నుంచి తొలగించాలని సిపిఐ బద్వేల్ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ మండల కార్యదర్శి రవికుమార్ లు జిల్లా అధికారులకు తెలిపారు. పోరుమామిళ్ల సిపిఐ బృందం మండలంలోని కొండుగారి పల్లె గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల వద్దకు వెళ్లి విద్యార్థికి జరిగిన ఘటనపై విచారించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం విద్యార్థికి జరిగిన సంఘటనపై డిఇఓ, ఎంఈఓ లు, పోలీస్ అధికారులు, వైద్యులు, అందరూ కూడా తప్పుడు రిపోర్టుకు తావు లేకుండా జరగబోవు రోజుల్లో ఏ ఒక్క ఉపాధ్యాయుడు ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడకుండా ఉండాలంటే ఇలాంటి వారిని వెంటనే సమగ్ర విచారణ చేసి ఉపాధ్యాయ వృత్తి నుంచి తొలగిస్తే వేరొకరు చేయకుండా ఉంటారని ఆ విధమైన చర్యలు తీసుకోవాలని భారత సిపిఐ పోరుమామిళ్ల మండల సమితిగా అధికారులకు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కేశవ, కార్యవర్గ సభ్యులు సనమాల చెన్నయ్య, పిడుగు పేరయ్య, షేక్ మహమ్మద్ హుస్సేన్, బొజ్జ చంద్ర, తదితరులు పాల్గొన్నారు

## అన్నదాతల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : అన్నదాతల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు. మంగళవారం మదనపల్లి రూరల్ మండలం,తట్టివారిపల్లి సచివాలయ ఆవరణంలో నిర్వహించిన గ్రామసభలో సర్పంచ్ దీపాతో కలిసి రైతులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా రైతులకు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులలో భరోసా కల్పించేందుకు తమ వ్యవసాయ పొలాలకు చెందిన పాస్ పుస్తకాలపై రాజముద్రతో అందించడం సంతోషదగ్గ విషయమన్నారు.పాసుపుస్తకా లలో ఏమైనా పొరపాట్లు ఉంటే ఇక్కడనిర్వహించే డెస్క్‌వద్దసరిచేసుకోవచ్చని సూచించారు.రైతులకు పెట్టుబడి సాయం కింద ప్రతిఏటా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.20 వేలు అందజేస్తున్నట్లుతెలిపారు. టిడిపీ నాయకులు జయరామ్ యాదవ్,షామీర్ బాషా,ఖాసీం,ఎంపీడీవోతాజ్‌మస్రూర్,మాజీ సర్పంచ్ వేమ నారాయణ రెడ్డి,పెద్దసంఖ్యలోతెలుగుదేశంకార్యకర్తలు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తట్టివారిపల్లి బీసీ సంఘం అధ్యక్షుడిగా పూజారి ఉదయ్ కుమార్



**మదనపల్లి రూరల్,మేజర్ న్యూస్** : మదనపల్లి మండలం తట్టివారిపల్లి గ్రామ పంచాయతీకి చెందిన వైఎస్సార్‌సీపీ బీసీ సంఘం అధ్యక్షులుగా పూజారి ఉదయ్ కుమార్ ఎన్నికయ్యారు.పార్టీ అధిష్టానం ఆయనను ఈ పదవికి నియమించడంతో గ్రామంలో వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.పూజారి ఉదయ్ కుమార్ గతంలో ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డ్ వాలంటీర్ సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహించారు.వాలంటీర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు,ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా ఆయన కీలక పాత్ర పోషించారు.బీసీ వర్గాల అభ్యున్నతి,పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతానని ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ తెలిపారు.తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన పార్టీ నాయకత్వానికి ఆయన కృతజ్ఞత~లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్,మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి,వీఎస్ రెడ్డి,తట్టి శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నెట్ బాల్ క్రీడలో విశ్వం సీ.బీ.ఎస్.ఈ హైస్కూల్ విద్యార్థిని ప్రతిభ

### – జాతీయస్థాయి పోటీలకు ఎంపిక – అభినందించిన ఛైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి



**కురబలకోట,మేజర్‌న్యూస్** : తూర్పుగోదావరి జిల్లా,రావులపాలెం మండలం,వేదిరేశ్వరం నందు గత ఏడాది డిసెంబర్ 27,28 తేదీలలో నెట్ బాల్ సీనియర్ మెన్ అండ్ ఉమెన్ అసోసియేషన్ మీట్ నిర్వహించారు.ఇందులో ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టు పాల్గొనడం జరిగింది.చిత్తూరు జిల్లా జట్టు నుంచి బాలికల విభాగం నందు విశ్వం స్కూల్ సీ.బీ.ఎస్.ఈ మదనపల్లికి సంబంధించిన టి.తేజశ్రీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై ఈ ఏడాది జనవరి 11 నుండి 14 వరకు హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం నందు జరిగినటువంటి నెట్ బాల్ పోటీలకు హాజరైంది.అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది.ఈ బాలికను విశ్వం విద్యాసంస్థల అధినేత ఎం.ప్రభాకర్ రెడ్డి అభినందిస్తూ తమ పాఠశాల విద్యార్థిని జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపిక రావడం గర్వకారణమ న్నారు. సదరువిద్యార్థినిజాతీయస్థాయి పోటీలలో సత్తాచాటి పాఠశాల మరియు జిల్లా కీర్తి ప్రతిష్టలు పెంచాలని ఆకాంక్షించారు.విశ్వం పాఠశాల ప్రిన్సిపల్ జే.రోజ్లిన్ ప్రియ మరియు వైస్ ప్రిన్సిపాల్ జీవన్ ఎంపికైన బాలికను విజయం సాధించాలని ప్రోత్సాహం అందిస్తూ అభినందించడం జరిగింది.ఈ విజయానికి కారణమైనటువంటి పిఈటి బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

## పొట్టు,దూళి నుంచి విముక్తి కల్పించాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తపల్లి పంచాయతీలో ఉండే, డిసిఎస్ఆర్ కాలనీలో పొట్టు మరియు దూళి నుంచి విముక్తి కల్పించాలని ఎంపీజే రాయలసీమ ఇంచార్జీ అయుబ్ ఖాన్ కోరారు. మంగళవారం వారు ఈ విషయమై స్థానిక కాలనీలో పర్యటించి మాట్లాడుతూ డిసిఎస్ఆర్ కాలనీలో దాదాపు 30 సంవత్సరాల నుంచి ప్రజలు నివసిస్తున్నారని, ఇక్కడ ఇళ్లకు పక్కనే వస్త్ర భారతి పక్కలో, వడ్ల మిషన్లు మరియు చనిక్కాయ మిషన్లు ఆడించడం వలన, పొట్టు మరియు ధూళి గత రెండుసంవత్సరాలనుంచి పూర్తిగా ఎక్కువగా వస్తూ ప్రజలకు అసౌకర్యంగా ఉన్నదని వివరించారు. ముఖ్యంగా వృద్ధులకు మరియు చిన్న పిల్లలకు దురద మరియు ఆయాసం వచ్చే ప్రమాదం ఉందని, కావున జిల్లా కలెక్టర్ గారు చొరవ తీసుకోవాలని, గ్రామ ప్రజలు మరియు ఎంపీజే ప్రొద్దుటూరు శాఖ తరపున కోరారు. కావున సత్వరం ఇటు నాయకులు అధికారులు స్పందించి పోట్టు మరియు ధూళి నుంచి విముక్తి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే పట్టణ అధ్యక్షులు హుస్సేన్ భాష కార్యదర్శి రఫీ సభ్యులు ముక్తార్ సాబీర్ జాఫర్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 5వ తేదీన భారత్ బంద్‌కు పిలుపు

### నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ జలీల్..




**కడప మేజర్ న్యూస్ :** అక్రమ అరెస్టు లు(రెడ్ బుక్) రాజ్యాంగం నిరసనగా మార్చి 5వ తేదీన భారత్ బంద్ కు నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ పిలుపును ఇచ్చారు, మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి రాజధాని అనే ప్రకటించిన చంద్రబాబు నాయుడు ఇప్పటికీ 20 నెలలు అయినప్పటికీ రైతులకు ఒక ప్లాట్ కేటాయించలేదన్నారు, మా యొక్క నియోజకవర్గంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందన్నారు, నారా లోకేష్ సామాజిక వర్గం ను వదిలేసి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కులాల వారిని జైలుకు పంపిస్తున్నారన్నారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేక విధానాలకు నిరసనగా మార్చి 5వ తేదీన భారత్ బంద్ పిలుపును ఇవ్వడం జరిగిందన్నారు, రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నివారించడానికి కేంద్ర ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవట్లేదన్నారు,పేదల మహిళలకు దుల్హన్ పథకం ఇవ్వలేదు. మైనారిటీ కార్పొరేషన్ నిధులు హజ్ హౌస్ నిర్మాణం చేపట్టలేదు. ఉర్దూ అకాడమీ నిర్వీర్యం చేశారు. కేంద్రం నుండి వచ్చిన నిధులు చంద్రబాబు నాయుడు, లోకేష్ ఇతర దేశాలలో దాచుకుంటున్నారు.ఈ కూటమి యొక్క ప్రభుత్వం వైఫల్యానికి కారణంగా 25న భారత్ బంద్ కు విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాము. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ లీడర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రమాణ స్వీకారం చేసిన గీతా సేవా సత్సంగం నూతన కమిటీ

**రాజంపేట,మేజర్ న్యూస్;** పట్టణంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో విశ్వహిందూ పరిషత్ ప్రాంత కార్యదర్శి కాకర్ల రాముడు ఆధ్వర్యంలో శ్రీ భగవాన్ గీతా సేవా సత్సంగం నూతన కమిటీ కొలువు తీరింది.ఈ మేరకు మంగళవారం సాయంత్రం సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కమిటీ అధ్యక్షులుగా నాగా వేణుగోపాలరెడ్డి, కార్యదర్శిగా బొట్టా రామచంద్రయ్య నాయుడు, కోశాధికారిగా చీనేపల్లి చంగయ్య, సహ కోశాధికారిగా ఆకేపాటి మహేశ్వరమ్మ, ఉపాధ్యక్షులుగా పూల సుబ్బయ్య, బద్వేలు సుబ్బరాయుడు, బొమ్మ రామ సుబ్బమ్మ, సహకార దర్శులుగా యతిరాజం హరినాథ శర్మ, సలహాదారులుగా అరవ రమణయ్య, పబ్బిశెట్టి సుబ్రహ్మణ్యం, దగ్గుపాటి శ్రీహరి నాయుడు, బొమ్మ వరం మునీశ్వర్ రెడ్డి, ఎం.ఆంజనేయులు నాయుడు, నిర్వహణ కమిటీ సభ్యులుగా తుమ్మలపెంట వేణుగోపాల్, గంగనపల్లి వెంకటరమణ, చిత్తూరు రఘునాథ్, కావేరి వెంకటరమణ, రావూరి శ్రీనివాసులు, పెద్దబుద్ధి రమణయ్య, చీనేపల్లి శ్రీనివాసులు, పి.శ్రీనివాసులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత సేవా సత్సంగం ద్వారా ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భక్తి భావాల వ్యాప్తికి తమ వంతుగా కృషి చేస్తామని పేర్కొన్నారు.

## వైరస్‌తో నష్టపోయిన తమలపాకు రైతులను ఆదుకోవాలి

### – పట్టించుకోని హార్టికల్చర్, వ్యవసాయ శాస్త్రవేత్తలు – ఎండిపోయిన ఆకుతోటలను పరిశీలించిన రైతు సంఘం నాయకులు



**చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ :** కడప జిల్లా సీకే దిన్నె మండలంలోని కొలుమూలపల్లె పంచాయితీ పరిధిలోని లింగారెడ్డి పల్లి గ్రామంలో వాతావరణ మార్పుల కారణంగా వైరస్ తెగులు వ్యాపించి తమలపాకు ఆకుతోటలు పూర్తిగా ఎండిపోయిన ఘటనపై ఏపీ రైతు సంఘం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వైరస్ బారిన పడి తీవ్రంగా నష్టపోయిన తమలపాకు రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించి అన్ని విధాలుగా ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం కడప జిల్లా కార్యదర్శి బి. దస్తగిరి రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం వైరస్ ప్రభావంతో ఎండిపోయిన ఆకుతోటలను రైతు సంఘం జిల్లా ప్రతినిధి బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమలపాకు సాగుకు లక్షలాది రూపాయలు పెట్టుబడిగా ఖర్చువుతుండగా, కోత దశకు వచ్చే కీలక సమయంలో వాతావరణవైరస్ కారణంగా తోటలు నిట్టనిలువునా ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇంతటి పరిస్థితి నెలకొన్నప్పటికీ వ్యవసాయ శాస్త్రవేత్తలు, సీకే దిన్నె మండలం హార్టికల్చర్ అధికారులు రైతులకు కనీసం సలహాలు, సూచనలు కూడా ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. లక్షలాది రూపాయలు జీతాలు పొందుతున్న కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించకుండా కార్యాలయాలకే పరిమితమవుతున్నారని విమర్శించారు. నష్టపోయిన తమలపాకు రైతులను వెంటనేగుర్తించి,వారిసమస్యలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా పోరాటం చేస్తామని రైతు సంఘం నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం కడప జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణయ్య, బాధిత రైతులు రాజా, బాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణంపై విజిలెన్స్ సేల్స్ టాక్స్ అధికారుల తనిఖీలు

పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల వ్యవసాయ డివిజన్లోని పులివెందుల టౌన్ లో ఉన్న గురు బాలాజీ రైతు డిపో దుకాణం పై నిన్నటి తనిఖీలు భాగంగా ఈరోజు కూడా తనిఖీ చేయడం జరిగింది తనిఖీలో భాగంగా పురుగుమందులకు సంబంధించి స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేయనందున 1019150 రూపాయల విలువగల పురుగుమందులు, వాటి అమ్మకాలను నిలుపుదల చేయడం జరిగింది. అదే విధంగా విత్తనాలకు సంబంధించి స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేయనందున 696200 రూపాయల విత్తనాల అమ్మకపు నిలుపుదలను చేయడం జరిగింది. అదేవిధంగా ఎరువుల దుకాణంలో కాలం చెల్లిన బయో ఫెర్టిలైజర్స్ ఆరు కేసులను గుర్తించి మండల వ్యవసాయ అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ సేల్స్ టాక్స్ గీతా వాణి, విజిలెన్స్ సిఐ శివన్న, విజిలెన్స్ వ్యవసాయ అధికారి లక్ష్మణ్ కుమార్, విజిలెన్స్ కానిస్టేబుల్ రామకృష్ణ, మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి పాల్గొన్నారు.

## ప్రధాన సూక్ష్మ పోషకాల గురించి అవగాహన



కలసపాడు మేజర్ న్యూస్ : బలవర్ధకమైన ఆహారం తోనే ఆరోగ్యం. మంచి పోషకమైన బలవర్ధకమైన ఆహారంతోనే తల్లి బిడ్డ అందరూ ఆరోగ్యంగా ఉంటారని నెలలో మొదటి మంగళవారం ఆశ " డే సందర్భంగా కలస పాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డా. శైలజ మాట్లాడుతూ ఆశ డే ప్రాధాన్యతలు ఫుడ్ పోర్టిఫికేషన్, ప్రధాన సూక్ష్మ పోషకాలు గురించి సిబ్బందికి అవగాహన కల్పించమని, ముఖ్యంగా మనం నిత్యంతేసుకొనే బియ్యం, గోధుమలు,పాలు,అయోడిన్ ఉప్పు,గుడ్డు తోపాటు అవసరమైన విటమిన్లు ఖనిజాలు అనగా విటమిన్ ఎ, బి ఎంతగానో ఉపయోగపడతాయని వైద్యులు తెలిపారు. ఈ నెల 17 వతేది నేషనల్ డి వార్మింగ్ డే ( జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం ఉన్నందున అంగన్వాడీ, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రవేట్ స్కూల్ లలో అందరికి ఈ అల్బే బెండజోలు మాత్రలు ప్రభుత్వం ఉచితంగా ఇస్తారని మీనూ ల్యూూచీవీ లు, ఆశ లు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని వారు తెలిపారు. అలాగే టీ. బి ముక్త భారత్ వందరోజుల కార్య క్రమం గురించి తెలియ జేశారు.గణ తంత్ర దినోత్సవం సందర్భంగా బద్వేలు డివిజన్ లో ఉత్తమ ఆశ గా ఎన్నికై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి చే బెస్ట్ అవార్డ్ అందుకున్న కలస పాడు ఆశ వర్కర్ రాజమ్మ ను వైద్య సిబ్బంది అందరూ సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్య క్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి వెంకట సుబ్బమ్మ, హెల్త్ అసిస్టెంట్ లు రామతీర్థం, జయ రామిరెడ్డి , ఆరోగ్య కార్య కర్తలు, ఆశ లు పాల్గొన్నారు.

## అర్బన్ ఎస్సైగా మధుసూదన్ రెడ్డి

పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్లో అర్బన్ఎస్సై గా మధుసూదన్ రెడ్డిని నియమించారు. గత రెండు నెలలుగా అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై గా పోస్టు ఖాళీగా ఉంది. నేపథ్యంలో కడప విఆర్ లో ఉన్న ఎం మధుసూదన్ రెడ్డిని పులివెందుల అర్బన్ ఎస్సై గా నియమించినట్లు సమాచారం.

## విద్యుత్ ఉప కేంద్రాల చరవాణి నెంబర్లు మార్పు

సుండుపల్లి మేజర్ న్యూస్ : సుండుపల్లె మండలం విద్యుత్ ఉపకేంద్రాల చరవాణి నంబర్లు మార్పు చేసినట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ రమేష్ బాబు తెలిపారు. సుండుపల్లె మండలంలోని 33/11 కేవీ ఎస్3 న్యూ మొబైల్ నంబర్లు మంగళవారం నుండి నుండి అనగా 03-02-2026 నుండి అమలులోకి వస్తున్నట్లు తెలియజేయడమైనది. మునుపటి బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ సరిగా పనిచేయకపోవడంతో ఎయిర్టెల్ నెట్వర్క్కు మార్పు చేయడం జరిగినదని తెలియజేశారు.

### విద్యుత్ ఉపకేంద్రాల కొత్త మొబైల్ నంబర్లు..

సుండుపల్లె -- 8712460442, రాయవరం -- 8712460447

మడితాడు -- 8712460446, జి.రెడ్డి వారిపల్లి -- 8712460448

ముడుశీపాడు -- 8712460449, పూజారివాండ్ల పల్లి -- 8712460443

సానిపాయి -- 8712460445, వినియోగదారులు ఈ నంబర్లను గమనించి, అవసరాల కోసం సంప్రదించవలసిందిగా కోరడమైనది.

# వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం పెరగాలి

**- రైతులకు ఉద్యానవన పంటలపై అవగాహన పెంచాలి - అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సూచనలు**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : రైతులకు ఉద్యానవన పంటలపై అవగాహన పెంచి రైతులను ఉద్యానవన పంటల వైపు మొగ్గు చూపేలా చర్యలు చేపట్టాలని,వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం పెరగాలని,రైతన్న మీకోసం కార్యక్రమంతో పాడి పశువుల రైతులను సమన్వయం చేసి ఆర్చిక అభివృద్ధిని సాధించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వ్యవసాయ శాఖ,ఉద్యానవన శాఖ,సూక్ష్మ నీటిపారుదల శాఖ,మార్కెటింగ్,పశు సంవర్ధకం, తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో ఆయా శాఖల పురోగతిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ సమీక్షిస్తూ ఈ-క్రాప్ బుకింగుపై జిల్లాలోని అన్ని మండలాలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని,ఎప్పటికప్పుడు నిర్దేశించిన లక్ష్యాలపై సమీక్షించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.సిసిఆర్సి కార్డులకు సంబంధించి 100 కంటే తక్కువగా రిజిస్టర్ చేసిన మండలాలు వెంటనే ఆయా మండలాలకు కేటాయించిన లక్ష్యాలను చేరుకోవాలని,రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకొని ఈ విషయంపై ఎప్పటికప్పుడు సమీక్షించి పురోగతిని సాధించాలన్నారు.భూ నాణ్యత పరీక్షలను అన్ని మండలాలలో ప్రారంభించి లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు.జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియాపై సమీక్షించగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దీనిపై కలెక్టరుకి వివరిస్తూ అన్నమయ్య జిల్లాలో 1900 ఎంటిఎస్ యూనిట్ల యూరియా అందుబాటులో ఉందని,మరో 2000 ఎంటిఎస్ యూనిట్ల యూరియా జిల్లాకు రానుందని పేర్కొన్నారు. జిల్లాలో ఏరియా కొరత ఎట్టి పరిస్థితుల్లో రాకూడదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విత్తనాల పంపిణీపై సమీక్షించగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జిల్లా కలెక్టరుకి వివరిస్తూ అన్నమయ్య జిల్లాలో రబీ సీజనుకు సంబంధించి వేరుశనగ , ఉలవల విత్తనాల పంపిణీ పూర్తయిందని తెలిపారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వేరుశెనగ పంటకు కావలసిన విత్తనాల పంపిణీ త్వరలో పూర్తవుతుందని తెలిపారు.జలధార ప్రాజెక్టు అమలవుతున్న కారణంగా అన్నమయ్య జిల్లాలో రబీ సీజన్లో 100 శాతం వ్యవసాయ భూమి సాగులోకి వచ్చిందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులను వరి పంట నుండి ఉద్యాన పంటలు పైపు మళ్ళించాలని దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.విత్తనాలు ఎరువుల నాణ్యతలో ఎక్కడ రాజీ ఉండరాదని ఆదేశించారు.పిఎం కిసాన్ కార్యక్రమంలో రైతులు అందించిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని,డ్రోన్ల వినియోగాన్ని వ్యవసాయంలో పెంచే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఉద్యానవన శాఖపై సమీక్షిస్తూ జిల్లాలో ఉద్యాన పంటల విస్తీర్ణం పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మండలాల వారీగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని అమలు చేయాలన్నారు.రాయలసీమ ప్రాజెక్టుపై జిల్లాలోని అన్ని రైతు సేవా కేంద్రాలను దృష్టిలో పెట్టుకొని కార్యాచరణను తయారు చేయాల న్నారు.జిల్లాలోని ఉద్యానవన శాఖకు సంబంధించిన అధికారులు మరియు సిబ్బందితో ఎప్పటికప్పుడు సమీక్షించి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. సూక్ష్మ నీటిపారుదల శాఖపై సమీక్షిస్తూ 2025-26వ సంవత్సరానికి గాను నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని సూక్ష్మ నీటిపారుదల రిజిస్ట్రేష న్లను పెంచాలని ఆదేశించారు. మండలం వారీగా నిర్దేశించిన లక్ష్యాలపై సమీక్షించి ప్రతి మండలము 100 శాతం లక్ష్యాలని చేరుకోవాలని ఆదేశించారు.పశుసంవర్ధక శాఖపై సమీక్షిస్తూ జిల్లాలో వ్యాధి నివారణ టీకాలు మరియు పశు ఆరోగ్య శిబిరాల నిర్వహణలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసి మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. జిల్లాలో ఉన్న పాడి పశువులకు భీమా సదుపాయాన్ని కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉత్పత్తి అవుతున్న పాల యూనిట్లను పెంచి పాడిపశువుల రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్నారు.రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు సరిపడా నగదును సమకూర్చి పాడిపశువుల యూనిట్లను కొనుక్కునేలా సదుపాయాన్ని అందించాలని పిడి డిఆర్డిఏని ఆదేశించారు.మార్కెటింగ్ శాఖపై సమీక్షిస్తూ గుర్రంకొండ మరియు మదనపల్లి మార్కెట్ యార్డులలో టమాట రేటు రైతులకు గిట్టుబాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



# దీర్ఘకాలిక వృద్ధికి ప్రాధాన్యత ఇచ్చిన బడ్జెట్

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు జంగింటి వెంకట సుబ్బారెడ్డి**

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రస్తుత బడ్జెట్ దీర్ఘకాలిక వృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని బిజెపి జిల్లా అధ్యక్షుడు జంగింటి వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. మంగళవారం బొల్లవరంలోని గోల్డెన్ పార్కులో నిర్వహించిన బిజెపి నియోజకవర్గ సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ భారతదేశ తాత్కాలిక ప్రయోజనాలకు కాకుండా దీర్ఘకాలంలో దేశ పురోగతికి తోడ్పాటు అందించే దిశగా ప్రపంచంలో భారత్ ను విశ్వ గురువుగా నిలబెట్టేందుకు వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారాం ప్రవేశపెట్టిన తాజా కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిందని వివరించారు. అభివృద్ధి పథంలో దేశాన్ని వేగంగా పరుగులు తీయించాలన్న సంకల్పంతో మోడీ సర్కార్ బృహత్తర ప్రణాళికతో రూపొందించిన బడ్జెట్ దీర్ఘకాలిక వృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. 2047 నాటికి భారత్ ను ప్రపంచంలో విశ్వరూపుగా నిలిపేందుకు ఇలాంటి బడ్జెట్ లు దోహదపడతాయన్నారు. తయారీ రంగం విదేశీ సుంకాలు ఉత్పాదక పెంపు వంటి కీలక అంశాలపై ఎంతగానో ప్రభావం చూపుతాయని వివరించారు. అంతర్జాతీయ రంగం రక్షణ రంగం కేంద్ర హోం శాఖ త్రివిధ దళాలకు ప్రాధాన్యత రైతు యువత మహిళా బాలికల బలోపేతానికి పెద్దపీట వేశారన్నారు గ్రామాల్లో హై స్పీడ్ నెట్ ను అందుబాటు తెచ్చేందుకు అడుగులు పడ్డాయన్నారు. ఆరోగ్య రంగానికి పెద్ద పీట వేస్తూ దేశంలో కేటాయించిన హెల్త్ హబ్ మన రాష్ట్రానికి అందించిన బహుమతి అని పేర్కొన్నారు. ఎయిమ్స్ ఆరోగ్య కేంద్రం కూడా ఏపీకి ఎంతో ప్రయోజనంగా మారుతుందని వివరించారు. క్యాన్సర్ నిర్మూలన కోసం విదేశాల నుంచి మందుల దిగుమతి సుంకాలను తీసేయడం హర్షించదగ్గ విషయమన్నారు. జిల్లా ప్రధాన



కార్యదర్శి కోనేటి ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ రానున్న మునిసిపల్ ఎన్నికలు అంకెల గారడి కాదని నీతికి నిజాయితీకి అభివృద్ధికి ప్రజలు పట్టం కడతారన్నారు. టిడిపి జనసేన తో కలిసి మున్సిపల్ ఎన్నికల్లో 41 వార్డులలో పోటీ చేసి విజయకేతం ఎగరవేస్తామని చెప్పారు. అందుకు తగ్గట్లుగా బిజెపి క్షేత్రస్థాయిలో కసరత్తు చేస్తుందని వివరించారు. ప్రజల ఆరాధ్య దైవమైన తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డుపై సిట్ వేసిన చార్జి షీటులో కల్తీ లేదని చెప్పలేదన్నారు. కానీ వైసీపీ నాయకులు కల్తీ జరగలేదని సిట్టు చార్జిషీట్ లో పేర్కొంది అంటూ ఆలయాలలో ప్రసాదాల పంచుకోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు స్వామివారి లడ్డుపై ఇలాంటి ప్రచారాలు మానుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో కన్వీనర్ గౌరీ శంకర్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గురుకుమార్ రాజుపాలెం మండలాధ్యక్షుడు ముల్లా అస్మద్ ప్రొద్దుటూరు రూరల్ అధ్యక్షుడు గోపిరెడ్డి మురళీకృష్ణ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకట్ నాయుడు బిజెపి నాయకులు రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



## రైల్వే డాక్టర్ నీ సన్మానించిన మండల నాయకులు

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు రైల్వే హాస్పిటల్ నందు మొట్టమొదటి మహిళా వైద్యాధికారిణి కి (డివిజనల్ మెడికల్ ఆఫీసర్ ) శ్రీమతి పి మౌనిక నీ కలిసి అభినందనలు తెలిపి సత్కారం చేసిన నందలూరు అన్నమాచార్య అకాడమీ హై స్కూల్ డైరెక్టర్, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ సలహాదారులు ఏనుగుల బాలాంజనేయులు , నందలూరు రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ నెంబర్ రాచూరి మురళి , హ్యూమన్ రైట్స్ డ్రగ్స్ అండ్ క్రైమ్ రీజన ల్ చైర్మన్ వీరబల్లి జై కుమార్ రెడ్డి సమాజ సేవాసమితి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పఠాన్ మెహర్ ఖాన్ పాల్గొన్నారు. డాక్టర్ శ్రీమతి మౌనిక రైల్వేకు విశేష సేవలు అందిస్తారని ఆశాభవం వ్యక్తపరచడం జరిగినది. రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ మెంబర్ రాచూరి మురళి మాట్లాడుతూ గతంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా పనిచేసినటువంటి డాక్టర్ బచ్చు జయభాస్కర్ రావు కూడా గతంలో ఈ యొక్క హాస్పిటల్ నుండి వైద్యరంగంలో ఈ ప్రాంతంలో ఈ హాస్పిటల్ నందు విశేష కృషి చేశారని పేర్కొనడం జరిగినది . ఈ కార్యక్రమంలో రైల్వే హాస్పిటల్ ఫార్మసిస్ట్ విజయలక్ష్మి సహ సిబ్బంది చిన్న రాయులు ,తులసి పాల్గొనడం జరిగినది .

## దివ్యాంగులకు రైల్వే ఐడెంటిటీ కార్డు ఫ్రీగా పంపిణీ



నందలూరు మేజర్ న్యూస్: రాయలసీమ స్థాయిలో విభిన్న ప్రతిభావంతులకు నందలూరు రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ మెంబర్ రాచూరి మురళి మరియు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఉమ్మడి కడప జిల్లా చైర్మన్ డాక్టర్ వేపగుంట డేవిడ్ కళ్యాణ్ రాజ్ వారిచే అంగవైకల్యం ఉన్న వారికి దివ్యాంజన్ రైల్వే ఫ్రీ ఐడెంటి కార్డు ఆన్లైన్ లో అప్లై చేసి రైల్వే అధికారులతో సమన్వయం చేసుకొని వారికి ఈ ఐడెంటిటీ కార్డు లు ఇప్పించబడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదు అని, దీనివలన దివ్యాంగులకు ట్రైన్ జనరల్ టికెట్ మరియు ట్రైన్ రిజర్వేషన్ ప్రయాణాలలో ఛార్జీల రాయితీలను పొందవచ్చును మరియు అంగవైకల్య వ్యక్తితో పాటు మరొకరు వ్యక్తిగత సిబ్బందిని కూడా అదే టికెట్టు రేటు పైన ప్రయాణం పొందవచ్చును అన్నారు. ఇందులో అంగవైకల్యం 40 శాతం మరియు అంతకంటే ఎక్కువ శాతం కలిగి ఉండవలెను. సంప్రదించవలసిన తారీకు లు 5- 2- 2026 నుండి 12- 2- 2026 వ తేదీ మధ్య .ఇందుకుగాను(1) ప్రభుత్వం చే గుర్తించబడినటువంటి అంగవైకల్యం సర్టిఫికెట్(2) ఆధార్ కార్డు (3)పాస్పోర్ట్ సైజు ఫోటో ఈ యొక్క రైల్వే అంగవైకల్య ఫ్రీ ఐడెంటి కార్డు అప్లై చేయుటకు కావలెను. మీ యొక్క ఐడెంటిటీ కార్డు కావలసినవారు క్రింద ఫోన్ నెంబర్లకు

డేవిడ్ 9652652402, మెహర్ 7396500319 ఫోన్ చేసి సంప్రదించగలరు.

## పాటిమీదపల్లి వద్ద వృద్ధుడి మృతదేహం గుర్తింపు

ఖాజీపేట మేజర్ న్యూస్ : ఖాజీపేట మండలం పాతిమీదపల్లి టోల్ ప్లాజా సమీపంలో వృద్ధుడు మృతి చెందిన ఘటన మంగళవారం వెలుగుచూసింది.ఖాజీపేట సీఐ వంశీధర్ తెలిపిన వివరాల ప్రకారం... మృతుడు లిలినంద్యాల జిల్లా, కోవెలకుంట్ల మండలం, బిజివేముల గ్రామానికి చెందిన బత్తల ఎర్రన్న (80)లిలిగా గుర్తించారు. తండ్రి లక్కన్న.

ఎర్రన్న ఫిబ్రవరి 2న ఉదయం చర్చి ప్రార్థనల కోసం గుంటూరు వెళ్తున్నట్లు తన బంధువులకు చెప్పి బయలుదేరినట్లు తెలిపారు. అనంతరం అదే రోజు రాత్రి నుంచి ఫోన్ కాల్స్‌కు స్పందించకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 3న ఉదయం 10 గంటల సమయంలో సామాజిక మాధ్యమాల ద్వారా పాతిమీదపల్లి సమీపంలో వృద్ధుడు మృతి చెందినట్టు సమాచారం అందినట్లు సీఐ తెలిపారు. అప్పటికే మృతదేహాన్ని కడప రిమ్స్ ఆస్పత్రికి తరలించినట్లు వెల్లడించారు.ఈ ఘటనపై మృతుని అల్లుడు సాల్ రాజ్ (50) ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ వంశీధర్ తెలిపారు.



## రైతులకు ఎరువుల సమస్యలపై గలం విప్పిన ఎంపీ.



**నందలూరు మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ నందు వ్యవసాయ రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయినా యూరియా కొరత మరియు ఎరువుల సరఫరా పై స్పష్టత కోరిన ఎంపీ మేడా రఘునాథ రెడ్డి .ఢిల్లీ నందు జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో రాజ్యసభ సభ్యులు ఎంపీ మేడా రఘునాథ రెడ్డి పాల్గొని ఆంధ్రప్రదేశ్ నందు ఇటీవల కాలంలో వ్యవసాయ రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయినా యూరియా కొరత మరియు ఎరువుల సరఫరా గురించి ప్రస్తావించారు. ప్రస్తుత ఎరువుల సీజన్ లో ఆంధ్రప్రదేశ్ , ఇతర రాష్ట్రాల వారీగా యూరియా సరఫరా లో ఎంత లోపం నమోదు అయ్యిందో, గత ఆరునెలల్లో ఆంధ్రప్రదేశ్ లో యూరియా నిల్వల స్థానం , పంపిణీ పరిస్థితి, కేంద్రం చేసిన కేటాయింపులు తెలిపాలని కోరారు.యూరియా కొరత లేదా ధరలకు సంబంధించిన సమస్యలకు రాష్ట్ర అధికారులు లేదా రైతు సంస్థల నుండి ఫిర్యాదులు అందాయా ఒకవేళ అందింటే వాటి వివరాలను తెలపాలని ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యూరియా , ఇతర ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను తెలపాలని కోరారు.ఈ విషయాలపై రసాయనాలు , ఎరువుల మంత్రిత్వ శాఖకు సంబంధించిన రాష్ట్ర మంత్రి స్మాత్ అనుప్రియ పటేల్ లిఖిత పూర్వకంగా వివరణ ఇవ్వడం జరిగింది..

# అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన కేంద్ర బడ్జెట్..

- నవభారత నిర్మాణానికి ఊతమిచ్చే బడ్జెట్
- బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెద్దపీట
- భారతీయ జనతా పార్టీ నాయకుల స్పష్టం

మదనపల్లె,మేజర్ న్యూస్ : కేంద్ర బడ్జెట్ అన్ని వర్గాలు,ప్రాంతాలను విస్మరించకుండ రూపొందించడం జరిగిందని బిజెపి పార్టీ నాయకులు ప్రకటించారు.ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో వికసిత్,ఆత్మనిర్భర భారత్ కు కేంద్ర బడ్జెట్ అద్దం పడుతోందని పేర్కొన్నారు. మంగళవారం అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లె పట్టణంలోని సొసైటీ కాలనీ నందు గల బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్,బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు బడ్జెట్ అభియాన్ కార్యక్రమం కార్యక్రమం అన్నమయ్య జిల్లా కన్వీనర్ ఎల్లంపల్లి ప్రశాంత్,కో-కన్వీనర్ మరియు సీనియర్ నాయకులు గోల్డెన్ వాలీ రమణారెడ్డి,బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి ఆనంద్,బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ ఎన్.సేతు,బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఓసూరి కిరణ్ కుమార్,బీజేపీ సీనియర్ నాయకులు భగవాన్,మండల అధ్యక్షులు మఠం కిరణ్,పూల నాగరాజులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో నిధులు దుర్వినియోగాన్ని అడ్డుకోవడం,పారదర్శకంగా పథకం అమలుకు జీ రామ్ జీ పేరుతో అమలు చేయడం జరుగుతుందన్నారు. బడ్జెట్ పై ప్రతి పక్షాలు విమర్శలను తిప్పికొట్టారు.దేశంలోని అన్ని వర్గాల ప్రజల నుండి మంచి స్పందన వస్తోందన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణలను ముందుకు తీసుకు వెళ్తూ,ప్రజల



కొనుగోలు శక్తిని మెరుగుపరిచే విధంగా బడ్జెట్ ను రూపొందించడం జరిగిందన్నారు.కేంద్ర ప్రభుత్వం 16వ ఆర్థిక సంఘం ద్వారా పెద్దఎత్తున నిధులు అందించిన విషయాన్ని గుర్తు చేశారు.ప్రస్తుత బడ్జెట్లో ఏపీకి పెద్దపీట వేయడం జరిగిందని,ప్రధాని మోదీకి ధన్య వాదాలు తెలిపారు.ముఖ్యంగా జాతీయ రహదారులు అభివృద్ధి,మూడు హైస్పీడ్ రైళ్లు కేటాయించడం జరిగిందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంగా - 2026 కేంద్ర బడ్జెట్‌ను దేశ ప్రజలంతా హర్షిస్తున్నారని,ఈ బడ్జెట్ ప్రాధాన్యతను ప్రజలకు,గ్రామస్థాయి వరకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత ఎన్డీఏ కూటమికి మరియు బిజెపి శ్రేణులకు ఉందన్నారు.దేశ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ 9వ సారి ప్రవేశపెట్టిన బడ్జెట్ నవభారత నిర్మాణానికి ఊతమిచ్చే విధంగా ఉందని స్పష్టం చేశారు.సాంకేతిక రంగంలో భారత దేశాన్ని అత్యున్నత స్థానంలో నిలపడానికి డేటా సెంటర్లకు ప్రభుత్వం రాయితీ లు ప్రకటించడం ఆహ్వానించదగ్గ విషయం అన్నారు.అంతేకాకుండా మెడికల్ టూరిజంగా దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లేలాగా అనేక ప్రయోజనాలు బడ్జెట్లో పొందుపరచడం జరిగిందని గుర్తు చేశారు.గ్రామీణ రైతాంగానికి,గ్రామీణ ప్రజానీకానికి మేలు చేకూర్చే విధంగా కేటాయింపులు బడ్జెట్లో ఉన్నాయని స్పష్టం చేశారు.

## వాహనాలు తనిఖీ రికార్డు లేని వాహనాలకు జరిమానా

సుండుపల్లి మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో వాహనాలను సుండుపల్లి ఎస్సై ఎస్ కే యం హుస్సేన్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా వాహనాల రికార్డులను పరిశీలించడంతోపాటు హెల్మెట్ లేని వారికి చలానాలు విధించారు ఈ సందర్భంగా అవగాహన కల్పిస్తూ వాహనదారులు ప్రతి ఒక్కరూ ఆర్ సి ఇన్సూరెన్స్ రికార్డులు వాహనంలో తిరిగేటప్పుడు దగ్గర ఉంచుకోవాలన్నారు అలాగే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు






## పుల్లంపేట పోలీసుల సహాయం

**పుల్లంపేట మేజర్ న్యూస్ :** హైదరాబాదు నుంచి తిరుమల వెళ్తున్న ఖా 10 జ్ 0003 నంబర్ గల ఇన్నోవా క్రిస్టా వాహనం రెడ్డిపల్లిచెరువు కట్టపై టైరు పగిలి నిలిచిపోయింది. ప్రయాణికులు డయల్--100కు ఫోన్ చేయగా పుల్లంపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ విజయభాస్కర్, హోంగార్డ్ ఈశ్వర్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. మహిళలు, చిన్నపిల్లలను సురక్షితంగా సమీప లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి తరలించి వసతి కల్పించి, కారును పంచర్ షాప్‌లో మరమ్మతులు చేయించి వారికి అప్పగించారు అత్యవసర పరిస్థితులలో సకాల సాయం అందించిన పుల్లంపేట పోలీస్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు .

# వై కోట ప్రాంతంలో జూదరుల అరెస్టు

**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ :** ఓబులవారిపల్లె మండలంలోని వై కోట ప్రాంతంలో ఐదుగురు జూదం ఆడుతున్న విషయం గమనించిన స్థానిక ఎస్సై తిరుపతి జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు రేణిగుంట డివిజన్ డిఎస్పీ ఆదేశాలతో, మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలను నిరోధించుటకు ప్రత్యేక చర్యలు చేపట్టబడుతున్నాయి. ఈ క్రమంలో భాగంగా మంగళవారం సిఐ కోడూరు రూరల్ వారికి అందిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా వై.కోట చెరువు సమీపంలోని పొలాల్లో గ్యాంబ్లింగ్ జూదం ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను ఓబులవారి ఎస్సై సిబ్బందితో కలిసి పెట్టుకోని వారి వద్ద నుంచి 5,200 రూపాయల జూదం నగదును స్వాధీనం చేసుకోన్నారు. నియోజక వర్గం లో ఎవరైనా ప్రజలు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎక్కడైనా ఏ పరిధి నైనా అలాంటి వాటి గురించి సమాచారం అందించిన యెడల వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయిని పోలీసులు తెలిపారు.

# ల్యాబ్ టెక్నీషియన్లు నైపుణ్యం పెంచుకోవాలి



**కడప రిమ్స్ మెజర్ న్యూస్ :** కడప ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్, మైక్రోబయాలజీ హెచ్ ఓ డి డాక్టర్ నాగశ్రీలత కడప: వైయస్సార్ కడప జిల్లాలోని ల్యాబ్ టెక్నీషియన్లు ఎప్పటికప్పుడు నైపుణ్యత సామర్థ్యాన్ని పెంచుకోవాలని కడప ప్రభుత్వ వైద్య కళాశాల (రిమ్స్) వైస్ ప్రిన్సిపాల్, మైక్రో బయాలజీ డాక్టర్ బి నాగ శ్రీలత తెలియజేశారు. ల్యాబ్ టెక్నీషియన్లకు డి హెచ్ ఆర్‌బిఐ సి ఎం ఆర్, వైరల్ రీసెర్చ్ అండ్ డయాగ్నొస్టిక్ లాబరేటరీ (వీఆర్ డి ఎల్) పద్ధతులపై మైక్రోబయాలజీ విభాగం వారు కడప ప్రభుత్వ వైద్య కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైక్రోబయాలజీ హెచ్ ఓ డి డాక్టర్ నాగశ్రీలత మాట్లాడుతూ ఎలిసా పద్ధతిలో డెంగ్యూ, చికెన్ గునియా పరీక్ష చేయుటకు వర్క్ షాప్ ను నిర్వహించామన్నారు. ఈ వర్క్ షాప్ ద్వారా 25 మంది ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొని తమ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు కృషి చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి జమున, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, డి ఎం హెచ్ ఓ నాగరాజు పాల్గొని ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# పి.ఎఫ్ స్లిప్పులను ఆన్లైన్ చేయాలి

## - జడ్పీ సీఈఓ కు యుటిఎఫ్ జిల్లా శాఖ వినతి.

కడప సిటీ మేజర్ న్యూస్. : 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్ స్లిప్పులను వెంటనే ఆన్లైన్ చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఓబుళమ్మ కు యుటిఎఫ్ జిల్లా శాఖ విజ్ఞప్తి చేసింది. మంగళవారం సాయంత్రం కడపలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ సీఈవో ఓబుళమ్మని కలిసి యుటిఎఫ్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ జిల్లా పరిషత్, మండల పరిషత్ పరిధిలోని ఉపాధ్యాయులు ప్రతి నెలా తమ వేతనం నుండి మినహాయించి జిల్లా పరిషత్ ప్రావిడెంట్ ఫండ్ కు కాంట్రిబ్యూషన్ ను జమ చేయడం జరుగుతున్నదన్నారు. అయితే జిల్లాలో జిల్లా పరిషత్ వారు ప్రావిడెంట్ ఫండ్ ను పూర్తిస్థాయిలో ఆన్లైన్ చేయకపోవడం మూలాన తమ మినహాయింపులు సక్రమంగా జమ అవుతున్నాయో లేదో తెలుసుకోలేని పరిస్థితి నెలకొని ఉందన్నారు. ఆన్లైన్ స్లిప్పులను కూడా 2023-24 ఆర్థిక సంవత్సరం వరకు మాత్రమే ఆన్లైన్లో పొందుపరిచారని, దీనివల్ల ఉపాధ్యాయులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు తమ ఖాతాకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోలేకపోతున్నారన్నారు. జిల్లా పరిషత్ అధికారులు స్పందించి తక్షణం 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన స్లిప్పులను ఆన్లైన్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా జెడ్పి సీఈవో ఓబులమ్మ మాట్లాడుతూ ప్రావిడెంట్ ఫండ్ స్లిప్పులను ఆన్లైన్ చేసే ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించామని, త్వరలోనే వాటిని ఆన్లైన్లో ఉంచుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శులు ఏజాస్ అహ్మద్, గోపీనాథ్, సుబ్బారెడ్డి ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, రామకేశవ, నరసింహులు, బాబు చెన్నయ్య, మహబూబ్ బాషా, చింతల రాయుడు,నాగన్న తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర

## - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వీరశేఖర్




**అట్లూరు, మేజర్ న్యూస్:** అట్లూరు మండలంలోని మద్దూరు కాలనీలో మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం అవగాహన సదస్సును నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు వీరశేఖర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని విబి జి రామ్ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో వలసలు నివారించాలంటే ఉపాధి హామీ చట్టం కావాలని ఎన్నో పోరాటాలు ఆందోళనలు చేస్తే ఫలితంగా 2005లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని గ్రామాలలో పేదలు ఉపాధి హామీ పథకం పనులకు వెళ్లి జీవిస్తున్నారని నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ చట్టానికి తూట్లు పొడుస్తూ గొప్పలు చెప్పుకుంటుందని గతంలో ఈ పథకానికి 90% నిధులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చేదని నేడు 60 శాతం మాత్రమే నిధులు కేటాయించి 125 రోజులు పరిధిలో కల్పిస్తామని చెప్పడం హాస్యాస్పదం ఉందన్నారు గ్రామాలలో ఈ పథకం ద్వారా వారం రోజుల్లో పని చేసుకుంటే నోటి కాడికి ముద్దబోతున్నటువంటి తరుణంలో ఈ ప్రభుత్వం ఉపాధి చట్టానికి తూట్లు పొడుస్తోందని గ్రామీణ వ్యవసాయ కూలీల మెడలకు ఉచ్చు బిగిస్తుంటే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏమాత్రం కూడా ప్రశ్నించడం లేదని 10% నిధులకే ఖర్చు చేయలేని ప్రభుత్వాలు నేడు 40 శాతం నిధులు ఏ విధంగా ఖర్చు చేస్తాయని ఇప్పటికే ఈ పథకం కింద పనిచేసే ప్రాంతాలలో టెంటు, మజ్జిగ, నీళ్లు గాని ఇవ్వడం లేదని కనీసం వంద రోజులు పూర్తి చేసుకున్న కూలీలకు పనిముట్లు కూడా ఇవ్వలేదన్నారు ప్రధానంగా అట్లూరు మండలంలోని మద్దూరు, చెండువాయి, వరికుంట, ఉప్పుటూరు గ్రామాలలో సరిగా పనులు కల్పించడం లేదన్నారు ఈ గ్రామాలలో నివసిస్తున్న దళితులకు ఏ ఒక్కరికి కూడా ఒక ఎకరం కూడా ప్రభుత్వ భూమి, మూడు సెంట్ల ఇంటి స్థలం లేక చాలా కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని జిల్లాలోనే అత్యధికంగా ప్రభుత్వ బంజరు భూములు ఉన్న అట్లూరు మండలంలో దళితుల చేతుల్లో మాత్రం భూములు లేకపోవడం బాధాకరమని దళితులు ఆర్థికంగా నిలదొక్కుకోవడం పాలక ప్రభుత్వాలకు ఇష్టం లేదన్నారు ఎన్నికల వచ్చినప్పుడు ఓటు బ్యాంకు రాజకీయాలు మాత్రమే చేస్తూ ఈ వ్యవసాయ కూలీలను దళితులను విస్మరించడం రాజకీయ నాయకులకు పరిపాటిగా మారిందన్నారు అందుకే రాబోవు రోజుల్లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూ పోరాటాలు నిర్వహించి ప్రభుత్వ భూములను పేద దళితులకు పంచిపెడతామని కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వీరశేఖర్ తెలిపారు అనంతరం మండల కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడుగా అట్లూరు గోపయ్య ప్రధాన కార్యదర్శిగా నాగరాజు సహాయ కార్యదర్శిగా నరసింహులు ఉపాధ్యక్షులుగా నరసయ్య, మునెయ్య తిరుపాలు తదితరులతో 11 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అరవ శేషారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా అధ్యక్షులు పొంగూరు నాగరాజు ఏరియా ఇన్చార్జి పడిగే వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరు మండల సమాఖ్యలో ఎఫ్ఎన్‌హెచ్ డబ్ల్యూపై శిక్షణ తరగతులు

## - ఆహారం, పోషణ, ఆరోగ్యం, పారిశుధ్యంపై అవగాహన

**చెన్నూరు మేజర్ న్యూస్:** వెలుగు పీడీ ఆదేశాల మేరకు మంగళవారం చెన్నూరు మండల సమాఖ్య సమావేశ మందిరంలో ఆహారం, పోషణ, ఆరోగ్యం, నీరు, పారిశుధ్యం (ఎఫ్ ఎన్ హెచ్ డబ్ల్యూ) అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటేష్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వ్యాప్తి చెందుతున్న సీజనల్ వ్యాధులు, తల్లి--శిశు మరణాల నివారణపై అవగాహన కల్పించారు. అలాగే ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన ఆహారం,తల్లి పాల ప్రాముఖ్యత మరియు ఉపయోగాలపై వివరించారు. ఈ శిక్షణలో సచివాలయ ఏఎన్ఎం బాల పుల్లమ్మ పాల్గొని శరీరానికి అవసరమైన పోషకాలు,విటమిన్లు, మినరల్స్ గురించి వివరించి,వాటిని రోజువారీ ఆహారంలో ఎలా పొందాలో శిక్షణార్థులకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమం మొదటి రోజున 13 గ్రామ సమాఖ్య సహాయకురాళ్లు,హెల్త్ సబ్ కమిటీ సభ్యులు,కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, మండల సమాఖ్య అకౌంటెంట్ హాజరయ్యారు.నేడు 14 గ్రామ



సమాఖ్య ఈసీ సభ్యులు,ఆరోగ్య కమిటీ సభ్యులకు శిక్షణతో పాటు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఏపీఎం తెలిపారు.

# కడప జిల్లాలో భారీగా ఎస్ఐల బదిలీలు

కడప క్రైమ్ మేజర్ న్యూస్ : కడప జిల్లాలో పలువురు ఎస్ఐలకు స్థానాచలం కల్పిస్తూ కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ కుమార్ మంగళవారం ఉత్తరాలు జారీ చేశారు. జిల్లాలో 15 మంది ఎస్ఐలను వివిధ స్టేషనులకు బదిలీ చేశారు. పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఆర్ వి కొండారెడ్డి బద్వేల్ పోలీస్ స్టేషన్ కు, తాయరు హుస్సేన్ బద్వేల్ నుండి వేంపల్లి పోలీస్ స్టేషన్ కు, ఎం రంగారావు వేంపల్లి పోలీస్ స్టేషన్ నుండి బద్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్ కు, ఎర్రగుంట్ల పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్న హనుమంతును పోరుమామిళ్ల స్టేషన్ కు, కడప వి ఆర్ లో ఉన్న మధుసూదన్ రెడ్డిని పులివెందల పోలీస్ స్టేషన్ కు, రామాంజనేయులు కడప విఆర్ నుండి ఎర్రగుంట్ల పోలీస్ స్టేషన్ కు, మధుసూదన్ రెడ్డి కడప విఆర్ నుండి ప్రొద్దుటూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు, సంజీవరెడ్డి బద్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్ నుండి ప్రొద్దుటూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ కు, మైనుద్దీన్ ముదునూరు పోలీస్ స్టేషన్ నుండి ప్రొద్దుటూరు 3 టౌన్ పోలీస్ స్టేషన్ కు, కృష్ణయ్య ప్రొద్దుటూరు 3 టౌన్ నుండి జి ఆర్ పల్లి పోలీస్ స్టేషన్ కు అక్కడ పని చేస్తున్న మంజునాథను తార్ల పొద్దుటూరు పోలీస్ స్టేషన్ కు అనిల్ కుమార్ ను టీ పొద్దుటూరు నుండి సింహాద్రిపురం పోలీస్ స్టేషన్ కు విఆర్ లో ఉన్న మధుసూదన్ రెడ్డిని ముద్దనూరు పోలీస్ స్టేషన్ కు సిద్ధపటం లో పనిచేస్తున్న ఎండి రఫీ నీ కడప తాలూకా పోలీస్ స్టేషన్ కు కడప వి ఆర్ లో ఉన్న హారికను సిద్ధవటం పోలీస్ స్టేషన్ కు బదిలీ చేస్తూ స్థాన చలనం కల్పించారు. వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టాలని డిఐజి ఆదేశాలు జారీ చేశారు.



## అత్యంత వైభవంగా సీటీఎం నలవీర గంగాభవాని జాతర

### – అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : ఉమ్మడి చిత్తూరు జిల్లా పడమటి మండలాలలో అత్యంత వైభవంగా నిర్వహించే తొలి జాతర సిపిఎం నలవీర గంగాభవాని అమ్మవారిని మంగళవారం ఎమ్మెల్యే షాజహాన్ భాష దర్శించుకున్నారు.ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే రాకతో అపూర్వ స్వాగతం పలికారు.స్థానిక తెలుగుదేశం నేతలతో కలిసి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆనంద్ పార్థసారథి,సురేందర్ రెడ్డి,నారాయణ,వెలుగు చంద్ర,వీర ప్రతాప్ తదితరులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి,అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నలవీర గంగాభవాని జాతర ఎంతో ప్రసిద్ధిగాంచిన్నారు.కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా అమ్మవారు కీర్తి గడించారన్నారు.అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజల సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి రెడ్డి స్వామి,ఏఎంసి డైరెక్టర్ చల్లా నరసింహులు,వేమన్న,కౌన్సిలర్ తులసి రామకృష్ణ,జెసిబి వేణు,జయరాం యాదవ్ పాల్గొన్నారు.

## ఎన్.టి.ఏ జిల్లా ప్రధాన కార్యదర్శిగా భాస్కర్ రెడ్డి ఎంపిక



**మదనపల్లి మేజర్ న్యూస్** :జిల్లాల పునర్విభజనలో భాగంగా మదనపల్లె కేంద్రంగా అన్నమయ్య జిల్లా పునర్వ్యవస్థీకరణ అయిన దృష్ట్యా అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా భాస్కర్ రెడ్డి,జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షునిగా ఇస్మాయిల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మంగళవారం మదనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్.టి.ఏ సదస్సు జరిగింది.ఈ సదస్సులో భాగంగా ఎన్.టి.ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి,జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో అందుబాటులో ఉండి,ఉపాధ్యాయ సేవకు అంకితమవుతామని తెలిపారు.ఉపాధ్యాయుల న్యాయపరమైన డిమాండ్ల సాధనకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్.టి.ఏ జిల్లా ఆర్థిక కార్యదర్శి కొండూరు మురళీ మోహన్ రాజు,అసోసియేట్ అధ్యక్షులు కె.కులశేఖర్ రెడ్డి,హెడ్మాస్టర్లు షాజహాన్,రఘు తదితరులు పాల్గొన్నారు.

## బండ్ల గణేష్‌కు స్వాగతం పలికిన సిద్ధవటం టిడిపి నాయకులు

**సిద్ధవటం, మేజర్ న్యూస్;** గత పాలనలో ప్రభుత్వం వారు పెట్టిన స్కిల్ డెవలప్మెంట్ కేసులో అన్యాయంగా జైలు పాలైన అప్పటి ప్రతిపక్ష నేత ఇప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలుగుదేశం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కి ఊరట లభించిన కారణంగా తాను మొక్కుకున్న మొక్కును తీర్చుకునేందుకు తిరుమలకు పాదయాత్రగా వస్తున్నా ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్ సిద్ధవటం మండలం మీదుగా వెళుతున్నందున సిద్ధవటం మండలం టిడిపి నాయకులు ఆయనకు శాలువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిద్దవటం మాజీ మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ సినీ నిర్మాత అయ్యుండి కూడా ఒక పార్టీకి అధ్యక్షుడు అయినటువంటి నారా చంద్రబాబునాయుడు ని ఇంతగా అభిమానిస్తున్న బండ్ల గణేష్ కి, వారు చూపిస్తున్న ప్రేమ అభిమానులకు మాకు చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వారి పాదయాత్ర దిగ్విజయంగా పూర్తయి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఆయనకు అందాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు అదేవిధంగా తెలుగుదేశం పార్టీని అభిమానించే ఎవరినైనా మేము ఇలాగే ఆదరిస్తామని తెలియజేశారు.



వీరితోపాటు సిద్ధవటం మండల సింగిల్ విండో చైర్మన్ దారపునేని దశరథ రామానాయుడు, భాకరాపేట సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు మరియు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు బండ్ల గణేష్ కి స్వాగతం పలుకుతూ వారు తలపెట్టిన పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి కావాలని ఆ భగవంతుని ఆశీస్సులు గణేష్ మీద ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.